- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శుక్రవారం
08-05-2026

సంపుటి : 01 సంచిక : 47 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 47 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha



### ప్రతి పేద కుటుంబానికి

## సొంత ఇల్లు

- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- గృహ విప్లవం, రెవెన్యూ సంస్కరణలతో నవశకానికి శ్రీకారం
- అదనపు ఎమ్మార్వోల నియామకం
- ఏ చిన్న పొరపాటు జరిగిన ఉపేక్షించేది లేదు
- ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల సమీక్ష
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మే 7 (మహాప్రభ):**
ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఇల్లు, భూమి ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే

-మిగతా 3 లో

### మమత సమావేశానికి 10 మంది

## ఎమ్మెల్యేల డుమ్మా!



3 లో

### ఎమ్మెల్యే కౌశిక్ పై..

# బీజేపీ దాడి

### రాళ్లు, కర్రలతో గుంపుగా అటాక్

- ఎమ్మెల్యే గంగుల క్యాంపు ఆఫీసుపై దాడి
- మరో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం
- ప్రభుత్వ వైఫల్యం వల్లే అరాచకం
- కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటయ్యాయి
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం



**కరీంనగర్ మే 7 (మహాప్రభ):**
కరీంనగర్ టౌన్ లో ఉద్రిక్తత నెలకొంది. బండి సంజయ్ పై పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా.. ఎమ్మెల్యే గంగుల క్యాంప్ ఆఫీస్ పై బీజేపీ నేతలు దాడి చేశారు. క్యాంప్ ఆఫీసులో ఉన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేశారు. క్యాంప్ ఆఫీస్ అద్దాలు పగలగొట్టి, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ నాయకులు రెచ్చిపోయి అరాచకం సృష్టించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై దాడికి తెగబడ్డారు. క్యాంపు కార్యాలయంలో ఉన్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సంబంధించిన వాహనాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు. పీఎన్జే జ్యువెలర్స్ చోరీ ఘటనపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్న సమయంలో కమలనాథులు రెచ్చిపోయి

-మిగతా 3 లో






## బీహార్ లోమంత్రివర్గ విస్తరణ

- నితీశ్ కుమార్ కుమారుడు నిశాంత్‌తో సహా 32 మంది మంత్రులు ప్రమాణస్వీకారం





3 లో



### పుచ్చకాయ వల్ల కాదు..

## అందులో కలిపిన విషం వల్లే!

- నలుగురి మృతికి కారణాన్ని వెల్లడించిన పోలీసులు

**ముంబై,మే 7 (మహాప్రభ):**
దక్షిణ ముంబైలో బిర్యానీ ఆరగించిన అనంతరం పుచ్చకాయ తిన్న తర్వాత ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించిన విషాద ఘటనలో కీలక నిజం వెలుగులోకి వచ్చింది. వారు పుచ్చకాయ తినడం వల్ల ఫుడ్‌పాయిజన్ అయ్యి మరణించ లేదని, వారిపై జరిగిన విష ప్రయోగం వల్ల మరణించారని ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించింది. బాధితుల శరీరంలో, వారు తిన్న పుచ్చకాయలో ఎలుకలను చంపడానికి వినియోగించే జింక్ ఫాస్ఫైడ్ విష పదార్థాన్ని గుర్తించారు. దక్షిణ ముంబైలో నివసించే అబ్దుల్

-మిగతా 3 లో



### మమతా బెనర్జీకి

## గవర్నర్ షాక్..

- ప్రభుత్వం రద్దు చేస్తూ ఆదేశాలు..
- రాజీనామాకు మమత ససేమిరా అనడంతో నిర్ణయం
- కొత్త ప్రభుత్వానికి లైన్ క్లియర్

**న్యూఢిల్లీ మే 7 (మహాప్రభ):**
పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఎం పదవికి రాజీనామా చేయబోనంటూ మొండి పట్టుదలతో ఉన్న మమతా బెనర్జీకి గవర్నర్ షాకిచ్చారు. మమత ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ ఆర్ఎన్ రవి తెలిపారు. దీంతో 2021--2026 వరకు ఉన్న మమత ప్రభుత్వం అధికారికంగా రద్దైంది. దీంతో ఇకపై మమత సీఎం పదవి కూడా రద్దైంది.గవర్నర్ నిర్ణయంతో రెండు రోజులుగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విషయంలో కొనసాగుతున్న

-మిగతా 3 లో


## టెర్రరిజంపై..ఉగ్రరూపం!

### ఆపరేషన్ సిందూర్ కి ఏడాది

- ఆర్మీ శౌర్యానికి ప్రధాని సెల్యూట్
- పాక్ పై దాడులను గుర్తు చేసుకున్న మోదీ
- సోషల్ మీడియాలో డీపీలు మార్చిన ప్రధాని, హోం మంత్రి
- వార్షికోత్సవం జాతీయ సంకల్పానికి చిహ్నం అన్న భారత సైన్యం
- సాయుధ దళాల సత్తాకు సెల్యూట్ : రాజ్ నాథ్ సింగ్

భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'కు ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులు తమ సోషల్ మీడియా ఖాతాల డిస్ ప్లే పిక్చర్లను (డీపీ) మార్చారు. గురువారం ప్రధాని మోదీ తన 'ఎక్స్' ఖాతా ప్రొఫైల్ చిత్రాన్ని ఆపరేషన్ జ్ఞాపకార్థం రూపొందించిన చిత్రంతో మార్చగా, ఆయనను అనుసరిస్తూ కేంద్ర మంత్రులు ఎస్. జైశంకర్, నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్ కూడా తమ డీపీలను మార్చారు. ఆపరేషన్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఇది "జాతీయ సంకల్పానికి చిహ్నం" అని భారత సైన్యం పేర్కొంది. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక వీడియోను కూడా విడుదల చేసింది. "పహల్గామ్ దాడికి పాల్పడిన ప్రతి ఉగ్రవాదిని, వారిని నడిపించే వారిని భారత్ గుర్తించి శిక్షిస్తుంది" అని ప్రధాని మోదీ గతంలో చేసిన హెచ్చరికను ఈ వీడియోలో పొందుపరిచారు. ఈ ఆపరేషన్ ద్వారా ఉగ్రవాదంపై తమది జీరో-టాలరెన్స్ విధానమని భారత్ మరోసారి ప్రపంచానికి స్పష్టం చేసింది. కాగా, "మన సైన్యం చూపిన అసమాన ధైర్యం, సంకల్పం ఉగ్రవాదంపై భారత్ వైఖరిని స్పష్టం చేసింది. ఉగ్రవాదాన్ని ఓడించే విషయంలో మా సంకల్పం అచంచలం" అని మోదీ ఉద్ఘాటించారు. రక్షణ రంగంలో మనం సాధించిన స్వావలంబనే నేడు జాతీయ భద్రతకు శ్రీరామరక్ష అని ఆయన పేర్కొన్నారు.

- న్యూఢిల్లీ,





3 లో

### రాజ్యాంగేతర శక్తిగా తమిళ

## గవర్నర్ వ్యవహారం

- ప్రజాతీర్పును గౌరవించకపోవడం అవమానం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు



**హైదరాబాద్,మే 7 (మహాప్రభ):**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేను ప్రజలు గెలిపిస్తూ తీర్పు ఇచ్చారని.. దానిని ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అగౌరవపరుస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న తమిళనాడు గవర్నర్.. ప్రజా తీర్పును గౌరవించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో

-మిగతా 3 లో

### దళపతికి..

# నిరాశ!

### సర్కార్ కు నో చెప్పిన గవర్నర్

- గవర్నర్‌ను మరోసారి కలిసిన విజయ్
- అవకాశం ఇవ్వాలని అభ్యర్థన
- మైనార్టీ బలంతో ప్రభుత్వ ఏర్పాటుకు పిలుపు
- మద్దతిస్తున్న 118 మంది జాబితా ఇవ్వండి
- పార్టీ ఎమ్మెల్యేలతో విజయ్ మీటింగ్
- మద్దతిచ్చేందుకు వీసీకే, పీఎంకే రెడీ
- ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తుది నిర్ణయం

టీవీకే అధినేత విజయ్ కు మరోసారి నిరాశ ఎదురైంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని గురువారం ఉదయం గవర్నర్ ను కోరారు. అయితే.. మైనార్టీ బలంతో ప్రభుత్వం ఏర్పాటుకు పిలవలేమని గవర్నర్ నో చెప్పారు. చెన్నైలోని రాజ్ భవన్ లో గవర్నర్ తో విజయ్ భేటీ అయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుకు తనకు అవకాశమివ్వాలని మరోసారి రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ను కోరారు. తనకు మద్దతిస్తున్న వారి వివరాలను గవర్నర్ కు వివరించారు. అయితే.. తమిళనాడు రాజ్ భవన్ వర్గాల సమాచారం మేరకు టీవీకే ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రయత్నంపై గవర్నర్ సంతృప్తి చెందలేదు. అలాగే ఆ పార్టీ 118 సీట్ల మేజారిటీ మార్కును నిరూపించుకోవాలని కోరారు. చిన్న పార్టీల మద్దతు తెప్పవచ్చన్న ఊహతో విజయ్ తన వాదనను వినిపిస్తున్నారా? అని గవర్నర్ ఆయన్ను ప్రశ్నించారు. అలాగే ప్రభుత్వ స్థిరత్వాన్ని కూడా ప్రశ్నించారు. సభలో మెజారిటీని ఎలా నిరూపించుకుంటారో, తనకు మద్దతు ఇస్తున్నట్లు సూచించిన పార్టీల నుండి మద్దతు లేఖలను చూపించాలని గవర్నర్ విజయ్ ను కోరారు.

- చెన్నై,




3 లో

## ఉద్యోగుల వయో పరిమితి సడలింపు?

### నిరుద్యోగులకు తీపి కబురు

- ప్రభుత్వాన్ని అభ్యర్థించిన కోదండరామ్
- ఆ దిశగా రేవంత్ రెడ్డి అడుగులు
- కేసీఆర్ పాలనలో పదేళ్ల వయో పరిమితి పెంపు
- ఈ నెలతో ముగిసిన ఆ గడువు
- తాజాగా వయోపరిమితి పెంచాలని విజ్ఞప్తులు



**హైదరాబాద్, మే 7 (మహాప్రభ):**
నిరుద్యోగులకు తీపి కబురు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం వేచి చూస్తున్న నిరుద్యోగులకు వయో పరిమితి పైన కీలక నిర్ణయం వెలువడనుంది. ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇచ్చే నోటిఫికేషన్లలో వయో పరిమితి పెంపుపై ప్రభుత్వం

-మిగతా 3 లో

## సవతి తల్లిపై అత్యాచారానికి పాల్పడి.. గర్భవతిని చేసిన విద్యార్థి



**న్యూఢిల్లీ మే 7 (మహాప్రభ):**
యువకుడైన విద్యార్థి తన సవతి తల్లిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెను గర్భవతిని చేశాడు. బాధిత మహిళ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ యువకుడిని అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 55 ఏళ్ల వికాస్ శ్రీవాస్తవ ఒక ప్రైవేట్ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. 2024లో ఉద్యోగం పేరుతో 26 ఏళ్ల మహిళ అతడికి పరిచయమైంది. వారిద్దరి మధ్య సంబంధం ఏర్పడటంతో ఆమెను రెండో పెళ్లి చేసుకున్నాడు.కాగా, వికాస్ కుమారుడైన 21 ఏళ్ల అక్షత్ శ్రీవాస్తవ ఈ పెళ్లిని వ్యతిరేకించాడు. దీంతో సవతి తల్లి అయిన ఆ మహిళతో అతడు గొడవ పడేవాడు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 10న అక్షత్ తన గదిలోకి ప్రవేశించి అత్యాచారం చేశాడని ఆ మహిళ ఆరోపించింది. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని అతడు బెదిరించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను గర్భం దాల్చినట్లు ఆమె పేర్కొంది. మరోవైపు ఈ విషయం గురించి తన భర్తకు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఆ మహిళ ఆరోపించింది. కుటుంబ పరువు, కొడుకు చదువు, అతడి భవిష్యత్తు కోసం మౌనంగా ఉండమని తనను కోరినట్లు ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. సవతి తల్లిపై అత్యాచారానికి పాల్పడి ఆమెను గర్భవతిని చేసిన నిందితుడు అక్షత్‌ను అరెస్ట్ చేశారు.

## పాకిస్తాన్‌లో పేలుడు.. ముగ్గురు చిన్నారులు మృతి




**ఇస్లామాబాద్ మే 7 (మహాప్రభ):**
పాకిస్తాన్ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో ఓ ఇంటి బయట జరిగిన పేలుడులో ముగ్గురు పిల్లలు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారని పోలీసులు గురువారం తెలిపారు. ఈ ఘటన బుధవారం రాత్రి జరిగింది. ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులోని లోయర్ సౌత్ వజీరిస్తాన్‌లోని ఘ్వా ఖ్వా ప్రాంతంలో బుధవారం (మే 6) రాత్రి మోటార్ సైకిల్‌లో అమర్చిన పేలుడు పదార్థం పేలడంతో ఈ విస్ఫోటనం సంభవించింది. సద్దామ్ హుస్సేన్ అనే వ్యక్తి ఇంటి బయట పేలుడు పదార్థాన్ని అమర్చిన మోటార్‌సైకిల్‌ని ఓ గుర్తు తెలియని వ్యక్తి పార్క్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. మృతులను షా హుస్సేన్ (15), సనాయా బీబీ (7), సోరీన్ బీబీ (8) గా పోలీసులు గుర్తించారు. ఈ పేలుడు వల్ల గాయపడ్డ ఇద్దరు చిన్నారుల్ని వానాలోని ప్రధాన ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు, భద్రతా దళాలు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై స్థానికులు విచారం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు అమాయక పౌరుల్ని లక్ష్యంగా చేసుకుని హతమారుస్తున్నారని స్థానికులు తెలిపారు.

## నేపాల్‌లో భూకంపం



**న్యూఢిల్లీ మే 7 (మహాప్రభ):**
నేపాల్‌లో భూకంపం సంభవించింది. సెంట్రల్ నేపాల్ లోని ధాడింగ్ జిల్లాలో గురువారం ఉదయం భూమి స్వల్పంగా కంపించిందని ప్రభుత్వం సంస్థ తెలిపింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు పేర్కొంది. దేశ రాజధాని ఖాట్మాండుకు 90 కి.మీ దూరంలో భూకంప కేంద్రం ఉందని, దీంతో ఖాట్మాండులో సైతం ప్రకంపనలు వచ్చినట్లు వెల్లడించింది. ఆస్తి, ప్రాణ నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## మా ఎమ్మెల్యేలు ఎవరూ వెళ్లిపోరు!



**న్యూఢిల్లీ మే 7 (మహాప్రభ):**
మా పార్టీ (నేషనల్ కాన్ఫరెన్స్) ఎమ్మెల్యేలు కొందరు బీజేపీలో చేరుతారని, జమ్ము కశ్మీర్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కొందరు ప్రచారం చేస్తున్నారు. ఇవన్నీ నిరాధారమైన వార్తలు. పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారం. రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ తన పాత మిత్రపక్షం బీజేపీకే ఓటు వేసింది. ఈ సంగతిని పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ గుర్తుంచుకోవాలి

# తమిళనాడులో హైడ్రామా.

### పుదుచ్చేరి రిసార్టుకు 28 మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు

**చెన్నై మే 7 (మహాప్రభ):**
టీవీకే చీఫ్ విజయ్ గడిచిన రెండు రోజుల్లో ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను రెండు సార్లు కలిశారు. కానీ ప్రభుత్వ ఏర్పాటుపై క్లారిటీ రాలేదు. 118 మంది ఎమ్మెల్యేల మద్దతు లేఖలు సమర్పిస్తేనే , ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి వస్తుందని గవర్నర్ చెప్పినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో విజయ్ భవితవ్యంపై అనిశ్చితి ఏర్పడింది. మరో వైపు అన్నాడీఎంకేకు చెందిన 28 మంది ఎమ్మెల్యే లు పుదుచ్చేరిలోని పూరంకుప్పంలో ఉన్న ప్రైవేటు రిసార్టుకు వెళ్లినట్లు తెలుస్తోంది.ఆ 28 మంది ఎమ్మెల్యేలు.. ఆ పార్టీ సీనియర్ నేత సీవీ షణ్ముగంకు మద్దతుదారులు. అయితే టీవీకే చీఫ్‌కు షణ్ముగం మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. 108 స్థానాలు గెలిచిన




టీవీకేకు.. ఇప్పటికే అయిదుగురు కాంగ్రెస్ నేతలు మద్దతు ఇచ్చేశారు. ఇక మెజారిటీకి కావాల్సింది మరో ఆరు మంది ఎమ్మెల్యేల సపోర్టు. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు మ్యాజిక్ మార్క్ అవసరమైన నేపథ్యంలో అన్నాడీఎంకే నేతలతో టీవీకే టచ్‌లో ఉన్నట్లు కూడా తెలుస్తోంది. మాజీ మంత్రి కేఏ సెంగొట్టియాన్ ఈ కోణంలో ప్రయత్నాలు మొదలుపెట్టారు. అన్నాడీఎంకే నేత సీవీ షణ్ముగంకు డిప్యూటీ సీఎం పోస్టు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కానీ అన్నాడీఎంకే సీనియర్ నేత, జనరల్ సెక్రటరీ ఎడప్పాడి కే పళనిస్వామి మాత్రం .. టీవీకేకు మద్దతు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీంతో అన్నాడీఎంకే పార్టీలో చీలికలు వస్తున్నట్లు రూమర్స్ వస్తున్నాయి. కీలకమైన పదవులు ఇస్తే .. టీవీకేకు మద్దతు ఇవ్వడానికి షణ్ముగం, ఓఎస్ మణియన్ రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో టీవీకే న్యాయ సలహా తీసుకునే అవకాశం కూడా ఉన్నది. సుప్రీంకోర్టు లేదా హైకోర్టును ఆ పార్టీ ఆశ్రయించనున్నట్లు చెబుతున్నారు. తమిళనాడులో మరోసారి ఎన్నికలు నిర్వహించాలని కొందరు నేతలు అభిప్రాయపడ్డారు.

# 100 మంది ఉగ్రవాదులు హతం..

### 13 విమానాలు,11 ఎయిర్ ఫీల్డ్స్ ధ్వంసం

**జైపూర్: మే 7 (మహాప్రభ):**
ఆపరేషన్ సింధూర్ చేపట్టి గురువారం ఏడాది అవుతోంది. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాధిపతులు మీడియాతో మాట్లాడారు. ఎయిర్ మార్షల్ అవదేశ్ కుమార్ భార్తి మాట్లాడుతూ మే 7వ తేదీన ఇండియా 9 ఉగ్ర క్యాంపులను టార్గెట్ చేసిందన్నారు. అయితే పాకిస్థాన్ సైనిక చర్యకు దిగడంతో ఆ దాడుల్ని మరింత విస్తరించినట్లు చెప్పారు. 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన ఆధారాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఆ ఆధారాలను పరిశీలించవచ్చు అని భార్తి అన్నారు. పాకిస్థాన్‌కు చెందిన 11 ఎయిర్‌ఫీల్డ్స్‌ను టార్గెట్ చేసినట్లు చెప్పారు. ఆ దేశానికి చెందిన 13 విమానాలను కూల్చినట్లు తెలిపారు. సుమారు 300




కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ యుద్ధ విమానాన్ని కూడా కూల్చినట్లు ఆయన తెలిపారు. ఆ సంక్షోభ సమయంలో భారత్‌కు ఎటువంటి నష్టాన్ని పాక్ కలిగించలేకపోయిట్లు చెప్పారు.లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మాట్లాడుతూ 9 ఉగ్ర క్యాంపుల్లో ఉన్న సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు పేర్కన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్‌కు చెందిన వందకుపైగా ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. పాకిస్థాన్ మిలిటరీ చాలా పెద్ద సంఖ్యలో తమ దివంగత సైనికులకు అవార్డులు అందజేసిందని, దీని ద్వారా ఆ దేశ మిలిటరీ చావుదెబ్బ తిన్నట్లు అర్థమవుతోందన్నారు. వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్ మాట్లాడుతూ భారతీయ నౌకాదళం తమ యుద్ధ నౌకలను మోహరించడం వల్ల.. పాకిస్థానీ నేవీ, ఎయిర్ ఫోర్స్ వెనుకడుగు వేసిందన్నారు. ఒకవేళ పాకిస్థాన్ మళ్లీ దూసుకొస్తే, దాన్ని తిప్పికొడుతామన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో స్వదేశీ వ్యవస్థలన్నీ కీలక పాత్ర పోషించినట్లు అధికారులు చెప్పారు. బ్రహ్మోస్ మిస్సైల్స్, ఆకాశ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమస్, డ్రోన్లు, అత్యాధునిక నిఘా వ్యవస్థలు ఆపరేషన్ సింధూర్ సమయంలో నిర్ణయాత్మక పాత్ర పోషించాయి.

### విజయ్‌కి మద్దతిస్తామన్న డీఎంకే మిత్రపక్షాలు..

# ఫ్రీ హ్యాండ్ ఇచ్చిన ఎంకే స్టాలిన్

**న్యూఢిల్లీ మే 7 (మహాప్రభ):**
తమిళనాడు రాజకీయాల్లో ప్రభుత్వ ఏర్పాటుపై నెలకొన్న ప్రతిష్టంభన ఇప్పుడు అత్యంత కీలకదశకు చేరుకుంది. మ్యాజిక్ ఫిగర్ 118కి కేవలం ఆరు స్థానాల దూరంలో నిలిచిన విజయ్ టీవీకే పార్టీ .. అధికారం కోసం చేస్తున్న ప్రయత్నాలు అనూహ్య మలుపులు తిరుగుతున్నాయి. డీఎంకే కూటమి లోని వీసీకే , వామపక్ష పార్టీల నేతలు గురువారం మధ్యాహ్నం స్టాలిన్ ను కలిశారు. టీవీకే పార్టీ తమ మద్దతు కోరుతున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహంపై వారు చర్చించారు.ఈ సందర్భంగా స్టాలిన్ తన మిత్రపక్షాలకు 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చారు. విజయ్‌కి మద్దతు ఇచ్చే విషయంలో స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవచ్చని ఆయన సూచించారు. ఇప్పటికే 5 సీట్లున్న కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. ఇప్పుడు రెండేసి



సీట్లున్న వీసీకే, సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా సానుకూలంగా స్పందిస్తే విజయ్‌ని బలపర్చే ఎమ్మెల్యేల సంఖ్య 118కు చేరుతుంది. దాంతో ఆయన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం అవుతుంది. మరోవైపు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ -- విజయ్ మధ్య జరుగుతున్న చర్చలు ఉత్కంఠను రేపుతున్నాయి. గురువారం ఉదయం జరిగిన భేటీలో గవర్నర్ పలు కీలక ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. మెజారిటీ లేకుండా ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారు? ఏయే పార్టీలు మద్దతు ఇస్తాయో స్పష్టమైన ఆధారాలు ఏవి..? అని ఆయన ప్రశ్నించారు. దీనికి విజయ్ బదులిస్తూ తాను అసెంబ్లీలో 'ఫ్లోర్ టెస్ట్'కు సిద్ధమని, సభలోనే తన బలాన్ని నిరూపించుకుంటానని ధీమా వ్యక్తంచేశారు. అయితే ప్రమాణ స్వీకారానికి ముందే మెజారిటీ నిరూపించుకోవాలని గవర్నర్ సూచించడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. గవర్నర్ వైఖరిని వీసీకే అధినేత తిరుమావళవన్ తీవ్రంగా తప్పుబట్టారు. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్‌ని ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించకుండా అడ్డుకోవడం అంగీకారయోగ్యం కాదని ఆయన వ్యాఖ్యానించారు. బలాబలాలు తేలాల్సింది లోక్‌భవన్ వేదికగా కాదని, అసెంబ్లీ వేదికగా మాత్రమేనని ఆయన అన్నారు.

# హిజ్బుల్లా కమాండర్‌ని హతమార్చిన ఇజ్రాయిల్ సైన్యం

**బీరూట్ ,మే 7 (మహాప్రభ):**
బీరూట్ దక్షిణ శివారు ప్రాంతాలపై బుధవారం బాంబు దాడులు చేసి హిజ్బుల్లా రాద్వాన్ ఫోర్స్ కమాండర్ మాలెక్ బలూను హతమార్చినట్లు ఇజ్రాయిల్ దళాలు గురువారం ప్రకటించాయి. అయితే దీనిపై హిజ్బుల్లా ఇంతవరకు స్పందించలేదు. ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఇజ్రాయిల్ సైన్యం దాడి గురించి బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో ప్రకటించారు. బుధవారం లెబనాన్ రాజధాని బీరూట్ దక్షిణ శివారు ప్రాంతాల్లోని ఘోబేరిని (పురపాలక సంఘ కార్యాలయాన్ని) లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు దాడి చేశాయి అని లెబనాన్ ప్రభుత్వ



ఆధ్వర్యంలోని నేషనల్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. దాడులు చేసినప్పుడు ఈ ప్రాంతంలో పెద్ద పెద్ద శబ్దాలు వినిపించాయని..ఈ దాడుల వల్ల భారీ నష్టం వాటిల్లిందని న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది.ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ స్థావరాలపై కాల్పులు జరపడం, ఇజ్రాయెల్ సైనికులను గాయపరచడం వంటి వాటికి రద్వాన్ ఉగ్రవాదులే బాధ్యులు. ఏ ఉగ్రవాదికీ మినహాయింపు లేదు. ఇజ్రాయెల్ తన సుదీర్ఘ హస్తంతో ప్రతి శత్రువును, హంతకుడిని పట్టుకుంటుంది అని నెతన్యాహు టెలిగ్రామ్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు.కాగా, ఇజ్రాయిల్ లెబనాన్‌పై చేస్తున్న వరుస దాడులకు పాల్పడుతోంది. కాల్పుల విరమణ ఉన్నప్పటికీ ఇజ్రాయెల్ దళాలు లెబనాన్ దక్షిణ, తూర్పు ప్రాంతాలపై దాడులు కొనసాగించాయి. ఈ దాడుల్లో బుధవారం కనీసం 13 మంది మరణించారు. లెబనాన్‌లోని తూర్పు బెకా లోయలో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో నలుగురు మరణించారు. ఇక మార్చి 2 నుంచి లెబనాన్‌లో ఇజ్రాయిల్ సైన్యం జరిపిన దాడుల వల్ల 2,700 మందికిపైగా మరణించారు.

## మమతా బెనర్జీని కలిసిన అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ మే 7 (మహాప్రభ):**
పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పొందిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీని కోల్‌కతాలోని ఆమె నివాసంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన, "దీదీ, మీరు ఓడిపోలేదు" అని వ్యాఖ్యానించినట్లు టీఎంసీ అధికార వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ అధినేత్రి నివాసంలో మమతతో పాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీని కూడా అఖిలేష్ యాదవ్ కలిశారు. రాష్ట్రంలో బీజేపీపై మీరు చేసిన పోరాటం ఎంతో ప్రశంసనీయమని వారిద్దరితో అఖిలేష్ అన్నట్లు తెలుస్తోంది.అనంతరం అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణ



ప్రజల ఓటు హక్కును బీజేపీ లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా, దళిత, అల్పసంఖ్యాక వర్గాల వారి ఓటు హక్కును లాక్కుంటోందని మండిపడ్డారు. ఈ సమస్య ఇక్కడికే పరిమితం కాలేదని, ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లోనూ ఇదే జరిగిందని ఆరోపించారు.

## మమతా బెనర్జీకి గవర్నర్ షాక్..

మొదటి తరువాయి

ఉత్కంఠకు తెరపడింది. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 (2)బి ఆధారంగా మమత ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్లు గవర్నర్ వెల్లడించారు. ఈ నిర్ణయం గురువారం, మే 7 నుంచి అమల్లోకి వస్తుంది. ప్రభుత్వ రద్దు నిర్ణయంపై మమతా బెనర్జీ ఇంకా స్పందించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వం ఓటమి పాలైంది. బీజేపీ 207 సీట్లతో అధికారం దక్కించుకుంది. దీంతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలి. కానీ, ఈ ఓటమిని మమత అంగీకరించడం లేదు. తాము ఓడిపోలేదని, బీజేపీ, ఈసీ కలిసి కుట్ర చేసి తమను ఓడించాయని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో తాను సీఎం పదవికి రాజీనామా చేయబోనని ఆమె అన్నారు. దీంతో ఈ అంశం రాజకీయంగా ఉత్కంఠకు దారితీసింది. మిగతా రాష్ట్రాల్లో సీఎంలు ఫలితాలు వెలువడ్డ మరునాడే రాజీనామా చేశారు. కానీ, మమత ఇంతవరకు సీఎం పదవికి రాజీనామా చేయలేదు. ఈ నేపథ్యంలో గవర్నర్ నిర్ణయం కీలకంగా మారింది. మరో రెండు రోజుల్లో బీజేపీ ఆధ్వర్యంలోని కొత్త ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌లో కొలువుదీరనుంది.

## రాజ్యాంగేతర శక్తిగా తమిళ గవర్నర్ వ్యవహారం

మొదటి తరువాయి

చోటు చేసుకున్న తాజా పరిణామాలపై గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో టీ పీసీసీ చీఫ్ మాట్లాడారు. 108 స్థానాలు గెలిచి సింగిల్ లా÷-జర్గ÷స్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించక పోవడం దురదృష్టకరమని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేదిగా ఉందన్నారు. గవర్నర్ తీసుకుంటున్న ఈ నిర్ణయాలు.. ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయనే అనుమానం తనకు కలుగుతుందన్నారు. సింగిల్ లా÷-జర్గ÷స్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్‌తోపాటు ఎస్ఆర్ బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా? లేక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించాలనే ఉద్దేశపూర్వకంగా ఆయన ఇలా చేస్తున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోందని టీపీసీసీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన.. దానిని అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందంటూ బీజేపీపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు.

## ఉద్యోగుల వయో పరిమితి సడలింపు?

మొదటి తరువాయి

కసరత్తు చేస్తోంది. ఈ మేరకు తాజాగా వస్తున్న ప్రతిపాదనల పైన ప్రభుత్వం తొందర్లోనే అధికారికంగా వెల్లడించేందుకు సిద్ధమైంది.

సర్కార్ తుది కసరత్తు

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పేందుకు తుది కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇచ్చే నోటిఫికేషన్లలో వయో పరిమితి పెంపుపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. భవిష్యత్తులో వచ్చే నోటిఫికేషన్లకు వయో పరిమితి పెంచాలని ఇప్పటికే శాసనసభ, శాసన మండలి విప్‌లు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.

**సీఎం సానుకూలత**

ఎమ్మెల్సీలు కోదండరామ్, అద్దంకి దయాకర్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పదేళ్ల పాటు సడలించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సుదీర్ఘకాలం నోటిఫికేషన్లు రాకపోవడం, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం భర్తీ ప్రక్రియను నిర్లక్ష్యం చేయడంతో లక్షలాది మంది అభ్యర్థులు నష్టపోయారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ అంశంపై సానుకూలత వ్యక్తం చేశారు.

### పుచ్చకాయ వల్ల కాదు..

## అందులో కలిపిన విషం వల్లే!

మొదటి తరువాయి

దొకాడియా(44), అతని భార్య నస్రీన్ (35), వారి ఇద్దరు పిల్లలు ఆయేషా (16), జైనెబ్ (13)లు ఏప్రిల్ 25న రాత్రి బంధువుల ఇంటికి విందుకు వెళ్లారు.

అక్కడ వారితో కలిసి బిర్యానీని తిన్నారు. తర్వాత రాత్రి 1 గంటకు పుచ్చకాయను తిన్నారు. ఇంటికి చేరుకున్న అనంతరం వారికి వాంతులు, విరేచనాలు కావడంతో వారిని దవాఖానకు తరలించారు. అప్పటికే వారి కుమార్తె ఒకరు మరణించగా, మిగిలిన ముగ్గురిని జేజే ప్రభుత్వాసుపత్రిలో చేర్చగా వారు చికిత్స పొందుతూ మరణించారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బిర్యానీ, పుచ్చకాయ, వారు తాగిన నీరు శాంపిళ్లు తీసుకుని పరీక్షకు పంపారు. వారు తిన్న పుచ్చకాయలో జింక్ ఫాస్ఫైడ్ విష పదార్థ ఉందని, వారి నలుగురి శరారాల్లో లభ్యమైందని పోలీసులు తెలిపారు.

## బీహార్ లోమంత్రివర్గ విస్తరణ

### నితీశ్ కుమార్ కుమారుడు నిశాంత్‌తో సహా 32 మంది మంత్రులు ప్రమాణస్వీకారం

పాట్నా :




బీహార్ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో కొత్తగా జరిగిన మంత్రివర్గంలోకి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ చోటు దక్కించుకున్నారు. నిశాంత్‌తోపాటు 32 మంది గురువారం మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం పాట్నాలో గాంధీ మైదానంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా, రక్షణ శాఖా మంత్రి రాజనాథ్ సింగ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, జెడియు అధ్యక్షులు నితీష్‌కుమార్‌తోపాటు పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. కాగా, కొత్తగా ఏర్పడిన మంత్రివర్గంలో ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరితో సహా బీజేపీకి 15 మంత్రి పదవులు, ఇక మిత్రపక్ష పార్టీ జేడీయూకి 13 (ఇద్దరు డిప్యూటీ సిఎంలు : బిజేంద్ర ప్రసాద్ యాదవ్, విజయ్ కుమార్ చౌదరి), లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) : ఇద్దరు, హిందుస్తానీ ఆవామ్ మోర్చా (సెక్యులర్) : ఒకరు, రాష్ట్రీయ లోక్ మోర్చా నుంచి ఒకరు మంత్రులుగా గురువారం ప్రమాణం చేశారు. మంత్రివర్గంలో ఓబీసీ, ఈబీసీ, హిందువులు, దళితులు, మహిళలు ఇలా వివిధ సామాజిక వర్గాలకు చెందినవారికి క్యాబినెట్‌లో స్థానం కల్పించారు. ప్రస్తుతం మంత్రివర్గంలో ముఖ్యమంత్రి, ఇద్దరు ఉపముఖ్య మంత్రులతో 35 మందితో కూడిన మంత్రివర్గం ఉంది. 243 అసెంబ్లీ స్థానాలున్న అసెంబ్లీకి గరిష్టంగా 36 మంది మంత్రలు ఉండవచ్చు. తాజాగా ఏర్పడిన కొత్త క్యాబినెట్‌లోకి మాజీ సీఎం నితీశ్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ (జేడీయూ), శ్వేతా గుప్తా (జేడీయూ) మిథిలేష్ తివారి (బీజేపీ), శైలేష్ కుమార్ (జేడీయూ))లతో పాటు పలువురు కొత్త క్యాబినెట్‌లో మంత్రలుగా ప్రమాణస్వీకారం చేశారు.

## మమత సమావేశానికి 10 మంది ఎమ్మెల్యేల డుమ్మా!

కోల్‌కతా



బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో 15 ఏండ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెరపడింది. ఓటమితో తృణమూల్ పార్టీలో పొరపొచ్చాలు చోటుచేసుకున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా పార్టీ అధినేత మమతా బెనర్జీ ఏర్పాటుచేసిన కీలక సమావేశానికి 10 మంది ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. ఈ సమావేశంలో మమత కొందరు పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారని భోగట్టా. దీనికితోడు కీలక సమావేశానికి 10 మంది నూతన ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడం పార్టీలోని అంతర్గత పోరును బహిర్గతం చేసింది. నూతనంగా ఎన్నికైన 80 మంది ఎమ్మెల్యేల్లో 70 మంది హాజరయ్యారు.


# టెర్రరిజంపై.. ఉగ్రరూపం!

న్యూఢిల్లీ

పహల్గాం ఉగ్రదాడికి దీటుగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వార్షికోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ భారత సాయుధ దళాల ధైర్యసాహసాలను కొనియాడారు. ఈ ఆపరేషన్ దేశం దృఢ సంకల్పానికి, సైనిక సన్నద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆయన, భారత సైన్యం చూపిన సమన్వయం, కచ్చితత్వం ఆధునిక సైనిక చర్యలకు ఒక బెంచ్ మార్క్ గా నిలిచాయని ప్రశంసించారు. 'ఆత్మనిర్భర్ భారత్' చొరవతో రక్షణ రంగంలో భారత్ సాధిస్తున్న స్వయం సమృద్ధిని కూడా ఈ ఆపరేషన్ చాటిచెప్పిందని ఆయన అన్నారు.

**నిర్ణయాత్మక సైనిక చర్య**

గతేడాది ఇదే రోజున (మే 07, 2025) పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే), పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ బలగాలు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో నిర్ణయాత్మక సైనిక చర్య చేపట్టాయి. 2025 ఏప్రిల్ 22న పహల్గాం లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి బాధ్యత తీసుకుంది. దీంతో పహల్గాం




ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ మెరుపు వేగంతో చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' జరిగి ఏడాది పూర్తయినప్పటికీ, పాకిస్తాన్ కు తగిలిన గాయాలు ఇంకా మానలేదు. గతేడాది మే నెలలో పాక్ భూభాగంలోని 11 కీలక రక్షణ కేంద్రాలు, 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. ఈ దాడుల తాలూకు విధ్వంసం ఏ స్థాయిలో ఉందో తాజా ఉపగ్రహ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ, అమెరికాకు చెందిన అంతరిక్ష సాంకేతిక సంస్థ మ్యాక్సర్ అందించిన హైరిజల్యూషన్ చిత్రాల ప్రకారం.. పాక్ వైమానిక దళానికి చెందిన 8 కీలక ఎయిర్ బేస్ లు భారత్ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయి. భోలారీ, మురీద్, సుక్కూర్, రహీమ్ యార్ ఖాన్, సర్గోధాలోని ముషఫ్, నూర్ ఖాన్, జాకోబాబాద్ లోని షాబాజ్ బేస్ లోని విమాన హ్యాంగర్లు (షెడ్లు), రన్ వేలు ధ్వంసమయ్యాయి.

**పాక్ కు చావుదెబ్బ**

విధ్వంసానికి గురైన ఒక్కో నిర్మాణాన్ని పునరుద్ధరించడానికి పాకిస్తాన్ కు సగటున 6 నుంచి 7 నెలల సమయం పట్టిందని ఈ చిత్రాలు వెల్లడిస్తున్నాయి. కొన్ని స్థావరాల్లో కనీసం రన్ వేలకు ప్యాచ్ వర్క్ చేయడానికి కూడా పాక్ కు నెలల సమయం పట్టింది. ఏడాది గడిచినా కొన్ని కేంద్రాల్లో ఇప్పటికీ మరమ్మతులు, నిర్మాణ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. అంటే పాక్ వైమానిక దళం ఇంకా పూర్తిస్థాయి కార్యచరణలోకి రాలేదని స్పష్టమవుతోంది. భారత్ ఈ ఆపరేషన్ లో వాడిన అత్యంత భవిష్యత్తుతో కూడిన ఆయుధాల వల్ల పాక్ రక్షణ కవచాలు నేలమట్టమయ్యాయి. పాకిస్తాన్ తన వైఫల్యాలను బయటి ప్రపంచానికి తెలియకుండా దాచే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, శాటిలైట్ చిత్రాలు వారి రక్షణ వ్యవస్థ ఎంతగా కుప్పకూలిందో కళ్లకు కడుతున్నాయి. కేవలం ఉగ్రవాద స్థావరాలే కాకుండా, పాక్ సైనిక సామర్థ్యాన్ని కూడా భారత్ ఈ ఆపరేషన్ ద్వారా చావుదెబ్బ కొట్టింది.

# దళపతికి..నిరాశ!

న్యూఢిల్లీ

**బలపరీక్షకు ముందే లిస్ట్ ఇవ్వాల్సిందే..**

రాజ్యాంగబద్ధమైన సంప్రదాయాలను అనుసరించి, అతిపెద్ద ఏకైక పార్టీగా అవతరించిన టీవీకేకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఈ రెండు పార్టీల బలాన్ని కలిపి చూస్తే ప్రస్తుతం విజయ్ వద్ద 112 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. అయితే.. రాష్ట్ర అసెంబ్లీలో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 118కి చేరుకోవడానికి టీవీకేకు ఇంకా ఆరుగురు ఎమ్మెల్యేల మద్దతు అవసరం. గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ తన అధికారాలను ఉపయోగించి.. అసెంబ్లీలో మెజారిటీ నిరూపించుకోవడానికి విజయ్ కు నిర్ణీత గడువును విధించవచ్చు. ఈ గడువు ముగిసేలోపు విజయ్ మరో ఆరుగురు ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకుని, మొత్తం 118 మంది సభ్యుల మద్దతును సభలో నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ బలపరీక్షలో విజయ్ విజయం సాధిస్తే, తమిళనాడులో ఒక ప్రాంతీయ పార్టీ నూతన శకాన్ని ప్రారంభించినట్లవుతుంది. అయితే.. ప్రభుత్వ ఏర్పాటుకు మరో ఆరుగురి మద్దతు అవసరం ఉండటంతో గవర్నర్ ఈ అంశాన్నే ప్రస్తావించి, ప్రభుత్వ ఏర్పాటుకు రెండోసారి కూడా నో చెప్పారు. బలపరీక్షకు అనుమతి ఇవ్వాలంటే మద్దతు లిస్ట్ ఇవ్వాల్సిందే అని గవర్నర్ తేల్చి చెప్పారు.

ఆసక్తిగా మారిన రాజకీయాలు..

ఈ పరిణామంతో తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. విజయ్ ఏ పార్టీల నుండి లేదా ఏ స్వతంత్ర ఎమ్మెల్యేల నుండి ఆ ఆరుగురు సభ్యుల మద్దతును కూడగడతారనే అంశం చర్చనీయాంశమైంది. ఇదిలా ఉంటే ఎన్డీయే కూటమిలో ఉన్న పీఎంకే నాలుగు స్థానాల్లో గెలుపొంది.. డీఎంకే కూటమిలో ఉన్న వీసీకే పార్టీ రెండు సీట్లు విజయం సాధించింది. ఈ రెండు పార్టీలు విజయ్ కు మద్దతిచ్చేందుకు అంగీకరించాయన్నది ఒక సమాచారం. ఇప్పటి వరకు సీట్లు గెలుచుకున్న ఈ పార్టీల నేతలు తమ మద్దతు ప్రకటించింది.. ఈ ఆరుగురి సభ్యులతో విజయ్ బలం 120 కి చేరింది. అయితే.. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఒక్కటే మద్దతు లెటర్ ఇచ్చింది. పీఎంకే పార్టీ ఉప ముఖ్యమంత్రి పదవి ఆశిస్తోంది. దీనిపై విజయ్ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో మద్దతు లేఖలు పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక వీసీకే పార్టీ విజయ్ రాజీనామా చేసిన కుర్చి వద్ద సీటు తమకు ఇవ్వవలసిందిగా పట్టుపడుతున్నది.. దీంతో ఇక్కడ పీటముడి బిగిసింది. వీసీకే పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉంటే ఆ ఇద్దరినీ మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పార్టీలతో విజయ్ స్వయంగా మాట్లాడాలని నిర్ణయించారు. ఈ ప్రతిష్టంభన తొలిగితే తప్ప విజయ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు కనిపించడం లేదు.

సంతృప్తి చెందని గవర్నర్..

గవర్నర్ నిర్ణయంపై స్పందిస్తూ.. ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న తమ అభ్యర్థనను పునఃపరిశీలించాలని, మెజారిటీ లేకుండానే అతిపెద్ద పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి వాదించిన దాఖలాలు గతంలో ఉన్నాయని టీవీకే పేర్కొంది. సభలో తమకు అవసరమైన సంఖ్యాబలాన్ని నిరూపించుకోగలమనే విశ్వాసంతో ఉన్నామని టీవీకే గవర్నర్ కు తెలిపింది. అయినా గవర్నర్ సంతృప్తి చెందకపోవడంతో మరోసారి విజయ్ ప్రమాణ స్వీకారం వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో విజయ్ తనకు మద్దతిచ్చే ఇతర పార్టీలతో చర్చల్ని ముమ్మరం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

మొదటి తరువాయి

ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు. పేదల జీవితాల్లో గౌరవప్రదమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. పథకం కింద పేద కుటుంబాలకు వారి సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దాదాపు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి, రాష్ట్రవ్యాప్తంగా గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో జరుపుతున్న సమీక్షలో భాగంగా గురువారం హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారాలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్గొండ ఇన్ ఛార్జి మంత్రి ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్, వాకాటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో క్షేత్ర స్థాయిలోని పరిస్థితులపై స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో వ్యవహరించాలని, జిల్లా స్థాయిలో అధికారయంత్రాగమంతా సమన్వయంతో పనిచేస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో అత్యధిక శాతం అధికారాలను కలెక్టర్లకే దఖలు పరిచామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఒకసారి ప్రొసీడింగ్స్ ఇచ్చి, మొదటి బిల్లు వారి ఖాతాల్లో జమ అయిన లబ్దిదారులందరికీ తదుపరి విడతల బిల్లులన్నిటిని సకాలంలోనే విడుదలయ్యేలా చూడాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా, పూర్తి పారదర్శకంగా జవాబుదారీ తనంతో పనిచేస్తూ అర్హులైన వారికే ఫలాలు దక్కేలా చూడాలని ఈ విషయంలో ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం సేకరించి పూర్తి స్థాయిలో వినియోగించకుండా మిగిలి ఉన్న భూముల్లో అర్హులైన వారికి ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. గతంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజురైనా వివిధ కారాణలతో నిర్మాణాలను పూర్తి చేయని వారికి కూడా వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరక్టర్లు పూర్తి బాధ్యతాయుతంగా విధులను నిర్వహించాలని, లబ్దిదారులు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని , ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణపు పనులు ఏ స్థాయిలో ఉన్నా, ఈ నెల 20 వ తేదీలోగా లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాలని, ఈ విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడా చొరవ చూపాలని మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన పేదలనే లబ్దిదారులుగా ఎంపిక చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ కార్యాలయాలన్నింటిని ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నెలకొల్పేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అలాగే లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో, అవసరానికి అనుగుణంగా, అదనంగా మరో తహశీల్దార్‌ను నియమించనున్నా మని మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన జిల్లా కలెక్టర్లు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్నభూ వివాదాల సమస్య కు శాశ్వత పరిష్కారం కోసం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమన్నారు. ఈ దిశలో మరింత వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అటవీ, రెవెన్యూ అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనట్లుగా రెవెన్యూ విభాగంలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చి ఆర్డీవోలకు విస్తృతమైన అధికారాలు కల్పించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాకుండా, ఇతర ప్రయోజనాలకు వీటిని వినియోగిస్తే అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ పరిపాలనను బలోపేతం చేయడంలో భాగంగా సర్వే, సెటిల్మెంట్స్ మరియు భూ రికార్డుల శాఖ ద్వారా సమగ్ర సంస్కరణలు అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. భూ రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పేదలకు న్యాయం జరిగేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు.

2 లో

# ఎమ్మెల్యే కౌశిక్ పై.. బీజేపీ దాడి

మొదటి తరువాయి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కర్రలు, రాళ్లు, కత్తులతో వచ్చి దాడి చేశారు. దాడి సమయంలో క్యాంప్ ఆఫీసులోనే ఉన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలు గదిలోకి తరలించారు. పోలీసులు కలుగజేసుకుని పలువురు బీజేపీ నేతలను అడ్డుకుని అరెస్ట్ చేశారు. బీజేపీ దాడిని బీఆర్ఎస్ నేతలు ఖండించారు.

**కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు**

ఇది ఇలా ఉంటే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కేంద్రమంత్రి బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు చేశారు. కరీంనగర్ లో శాంతిభద్రతలు క్షీణించాయని, బండి సంజయ్ ఒక బాధ్యత గల హోంశాఖ సహాయ మంత్రిగా విఫలమయ్యారని విమర్శించారు. బండి సంజయ్ ఆఫీస్ కు కూతవేటు దూరంలో భారీ దోపిడీ జరిగితే ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. ఘటన జరిగి నాలుగు రోజులు గడిచినా బండి సంజయ్ ఒక్క రివ్యూ కూడా నిర్వహించకపోవడం సిగ్గుచేటన్నారు. బండి సంజయ్ కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏజెండానే మాట్లాడుతున్నారని, రేవంత్ నోట ఏ మాట వస్తే సంజయ్ అదే మాట మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో తన భార్య పుస్తెలు అమ్మి రాజకీయాల్లోకి వచ్చానని చెప్పిన బండి సంజయ్.. కార్పొరేషన్ ఎన్నికల్లో 50 కోట్లు ఎలా ఖర్చు చేశారని కౌశిక్ రెడ్డి నిలదీశారు. కేటీఆర్ ను తిట్టే స్థాయి బండి సంజయ్ కు లేదని.. దమ్ముంటే సబ్జెక్టుపై, కరీంనగర్ అభివృద్ధిపై కేటీఆర్ తో చర్చకు రావాలని సవాల్ విసిరారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకోడానికి సిద్ధంగా ఉన్నారు.. మరి బండి సంజయ్ సిద్ధమా? అంటూ ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపైనే బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసి దాడులు చేశారు.

**ప్రశ్నిస్తే దాడులా... కౌశిక్ రెడ్డి**


భారీ చోరీ జరిగిందని నిందితులను పట్టుకోవాలని అడిగితే దాడి చేస్తారా అని హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై బీజేపీ నాయకులు దాడి చేసిన అనంతరం మీడియా తో మాట్లాడుతూ తనపై జరిగిన దాడి తీరును ప్రతి ఒక్క మీడియా మిత్రులు పోలీసులు గమనించాలని, రౌడీషీటర్లను పంపించి మరి దాడి జరిపించారన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం పై దాడి తనపై హత్యాయత్నం జరిగిన సంఘటనకు పూర్తిగా బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ దేనని ఆరోపించారు. కరీంనగర్ లో జరిగిన గన్ కల్చర్ దోపిడీ నీ దీనినీ అడిగినందుకే మాపై అన్యాయానికి పాల్పడినట్లు చంపాలనే ఉద్దేశంతోనే దాడి జరిగినట్లు తెలియజేశారు.

**హత్యకు కుట్ర**

ప్రజల పక్షాన ప్రశ్నిస్తే తనను హత్య చేసేందుకు కుట్రపన్నారు. రాష్ట్ర హోంశాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, కరీంనగర్ లో శాంతి భద్రతలు సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఒక ఎమ్మెల్యే కైనా రక్షణ భద్రత లేని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం సరైన పద్ధతి కాదన్నారు. కేసీఆర్, కేటీఆర్ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై చేస్తున్న మరోసారి స్పష్టమైందన్నారు. చేతనైతే చర్యలకు వచ్చి మాట్లాడాలని అంతేగానీ ఇలా దాడులకు పాల్పడడం చేతగానితనమేనని, అసెంబ్లీ సాక్షిగా తాను భద్రత కరువైందని చెప్పినా కొన్ని రోజుల్లోనే తనపై దాడి జరిగిందన్నారు.

# సంపాదకీయం

## పశ్చిమాసియాలో శాంతి దోబూచులాట!




ఒకవైపు ఇరాన్‌తో యుద్ధం ముగిసిందంటారు, మరోవైపు శాంతి ఒప్పందం కుదరలేదంటారు. మేం చెప్పినట్లుగా వినకపోతే పెద్దఎత్తున తిరిగి దాడులు చేస్తామంటూ ఇంకోవైపు బెదిరిస్తుంటారు. అసలు యుద్ధమే లేదంటూ తమ పార్లమెంటును తప్పుదారి పట్టించారు. లెబనాన్ మీద దాడులను కూడా ఆపాలన్న ఇరాన్ డిమాండ్‌ను పట్టించుకోని అమెరికా ప్రతిరోజూ ఇజ్రాయిల్‌తో జరిపిస్తూనే ఉంది. తాను ప్రారంభించిన ప్రాజెక్టు ఫ్రీడమ్‌ను రెండురోజుల పాటు నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించాడు. హోర్ముజ్ జలసంధిలో చిక్కుకు పోయిన నౌకలకు దారి చూపి గమ్యస్థానాలకు పంపటానికి పెట్టిన పేరు అది. కాల్పుల విరమణకు ప్రకటించిన నెల రోజుల విరామం గురువారం నాటితో ముగిసిపోయింది. ఈ లోగా పాత అంశాలకే కొన్ని మార్పులు చేసి ఇరాన్ కొత్త ప్రతిపాదనలపేరుతో మధ్యవర్తి పాకిస్తాన్‌కు అందచేసింది. వాటిని పరిశీలిస్తున్నా మంటూనే తమతో ఒప్పందానికి రాకపోతే.....తాట తీస్తానంటూ ట్రంప్ పపాటలే పాడుతున్నాడు. ఒప్పందం కుదుర్చుకొనే పరిస్థితి మరింత మెరుగైందని అదే నోటితో చెబుతాడు. అతగాడు ఎన్ని పిల్లి మొగ్గలు వేసినా ఈ పరిస్థితిలో మార్పులేదు. ఐరోపాలోని అమెరికా మిత్రదేశాలన్నీ మరింతదూరం జరుగుతున్నాయి తప్ప చేయూత అందించేందుకు సిద్ధపడటం లేదు. ఇరాన్ సంక్షోభంలో అనేక దేశాల్లో ఆర్థిక పరిస్థితి అతలాకుతలమవుతున్నది, జనాల మీద ఇంధన భారం విపరీతంగా పెరుగుతున్నది. ఇదిలా ఉండగా బుధవారం నాడు ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అర్గాచీ చైనా సందర్శించి అక్కడి నేతలతో తాజాపరిస్థితి గురించి చర్చించటం ప్రాధాన్యత సంతరించుకుంది. వాషింగ్టన్ ఎన్ని బెదిరింపులకు పాల్పడినా వెన్నుదన్నుగా నిలుస్తున్న చైనాను ఇరాన్ నమ్ముతున్నది. ఒప్పందం కుదుర్చుకొనేందుకు ఇరాన్ ప్రతిపాదించిన పద్నాలుగు అంశాలపై రెండు పక్షాలూ క్రమంగా దిగివచ్చేందుకు ప్రాతిపదిక ఉన్నట్లు అమెరికా మీడియా సంస్థలు చెప్పిన కథనాలతో బ్రెంట్ ముడి చమురు ధర 98 డాలర్లకు తగ్గింది.రెండు రోజుల పాటు బలవంతంగా నౌకల విముక్తి పథకాన్ని నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటన కూడా దీనికి దోహదం చేసింది. యురేనియం శుద్ధిని కొంతకాలం వాయిదా వేసేందుకు ఇరాన్ అంగీకరిస్తే దాని మీద విధించిన ఆంక్షల ను క్రమంగా సడలించటంతో పాటు, స్తంభింపచేసిన ఇరాన్ నిధులను కూడా విడుదల చేసేందుకు అమెరికా సుముఖంగా ఉందని ఊహాగానాలు వెలువడ్డాయి. యురేనియం శుద్ధి హక్కును తాము వదలుకొనేది లేదని తప్ప అణ్వాయుధాలను తయారు చేస్తామని ఇరాన్ ఇంతవరకు ఎప్పుడూ చెప్పలేదు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందానికి (ఎన్‌పిటి) కట్టుబడే ఉన్నామని అంటోంది. ప్రపంచంలో అతిపెద్ద సైనిక శక్తిగా ఉన్న అమెరికా ఇప్పుడేం చేస్తున్నది? ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులను ప్రారంభించటమైతే చేసింది గానీ, ఇప్పుడు ఆ సంక్షోభం నుంచి బయటపడటానికి అమెరికా నానా ఇబ్బందులు పడుతున్నది. చెప్పుకోరాని చోట దెబ్బతగిలితే ఎవరికైనా ఎలా ఉంటుందో ట్రంప్‌ది అదే స్థితి. ఇరాన్ ప్రతిదాడుల్లో జరిగిన నష్టం గురించి చెప్పుకోలేడు, అలాగని దాచుకోలేడు. గల్ఫ్‌లోని పదిహేను అమెరికా మిలిటరీ కేంద్రాలలో 228 కట్టడాలు, ధ్వంసమైన పరికరాలకు సంబంధించి ఇటీవల ఇరాన్ కొన్ని చిత్రాలను విడుదల చేసింది. వాటిలో విమానాలను నిలిపే ప్రాంతాలు, చమురు డిపోలు,విమానాలు, రాడార్లు, సమాచార వ్యవస్థల వంటివి ఉన్నాయి. ఇంతవరకు ఆ చిత్రాలు తిమ్మినిబమ్మిని చేసి చూపినవిగా లేదా కృత్రిమ సృష్టి అని చెప్పలేక అమెరికా ఏవేవో పిట్టకథలను చెబుతున్నది.ఎవరెన్ని చెప్పినా ఇరాన్ గురిచూసి దెబ్బతీసిందని దాడుల సమయంలోనే వార్తలొచ్చినందున అలాంటి కథలను నమ్మాల్సిన అవసరం లేదు. ట్రంప్ చెప్పి నట్లుగా మరిన్ని దాడులకు పాల్పడితే ఇదే మాదిరి పరాభవం ఎదురుకావచ్చనే హెచ్చరికలే భూతల దాడులకు దిగకుండా అమెరికా మిలిటరీ జాగ్రత్తపడుతున్నదని చెప్పవచ్చు. ఇరాన్‌పై దాడులతో తమకు 25బిలియన్ డాలర్ల మేర నష్టం వచ్చినట్లు రక్షణశాఖ కబుర్లు చెబుతున్నది. కానీ, ఇది 50బిలియన్ డాలర్లకు పైమాటే ఉంటున్నట్టు తెలుస్తోంది. వర్తమాన సంవత్సరంతో పోల్చితే 42శాతం పెంచి వచ్చే ఏడాది రక్షణ బడ్జెట్‌ను 1.5లక్షల కోట్ల డాలర్లకు పెంచాలని ప్రతిపాదిస్తున్నారంటే ఎంతగా దెబ్బతిన్నదో చూడవచ్చు. పశ్చిమాసియా, మధ్య ప్రాచ్య ప్రాంతంలో జరిగిన నష్టాలకు సంబంధించిన చిత్రాలను విడుదల చేయవద్దని వాణిజ్య ఉపగ్రహ కంపెనీలను ట్రంప్ యంత్రాంగం ఆదేశిం చిందంటేనే అది ఎంతగా మూసిపెడుతోందో తెలుస్తోంది. ఇరాన్ విడుదల చేసిన చిత్రాలు చైనా, రష్యా ఉపగ్రహాలు తీసినవని వేరే చెప్పనవసరం లేదు. ఎందుకంటే టెహరాన్‌కు అలాంటి వ్యవస్థలు లేవు. గురిచూసి అమెరికా లక్ష్యాలను దెబ్బతీయటం కూడా ఆయా దేశాలందించిన సమాచారం, ఐరోపా సంస్థలు విడుదల చేసిన సమాచారం, చిత్రాలతోనే సాధ్యమైంది. పిల్లి చెలగాటం ఎలుకలకు ప్రాణ సంకటం అన్నట్లుగా అమెరికా వైఖరి మనతో సహా అనేక దేశాలకు ఇబ్బందులను తెస్తున్నది. అందువలన ఇరాన్ న్యాయమైన డిమాండ్లను అంగీకరించి శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని యావత్ ప్రపంచం వత్తిడి తేవాల్సి ఉంది!

### వైశాఖ బహుళ పంచమి సందర్భంగా

# గురుపీఠంలో ప్రత్యేక పూజలు..

**శివంపేట,మే 7 (మహాప్రభ):** శివంపేట మండలంలోని గూడూరులో గల గురు పీఠంలో వైశాఖ బహుళ పంచమి గురువారం సందర్భంగా శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం గురుపరంపర పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రధాన అర్చకులు శ్రీ శాస్తుల నటరాజ్ శర్మ మరియు శ్రీ శాస్తుల శ్రీ హర్ష ఆధ్వర్యంలో ఉదయం 6:30 శ్రీ షిరిడి సాయిబాబా కాకడ ఆరతి ఇవ్వడం జరిగింది. తదుపరి శ్రీ శాసుల నటరాజ్ శర్మ గారిచే బాబా అభిషేకము అలంకరణ మరియు బాబా గారి ఉత్సవ మూర్తికి అభిషేకం శతనామార్చన నివేదన అనంతరం ఆరతి సమర్పించడం అయినది. శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం లో శ్రీ శాస్త్రుల శ్రీ హర్ష గారిచే మూలమూర్తుల అభిషేకము అలంకరణ అర్చన ఆరతి సమర్పించడమైనది. తదుపరి శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం ఉత్సవమూర్తులకు మహన్యాస పూర్వక అభిషేకం తదుపరి శతనామార్చన నివేదన తో ఆరతి సమర్పించడం అయినది. శ్రీ పంచవటిలోని





దత్తాత్రేయ స్వామి, శ్రీ ధన్వంతరి, శ్రీ మహాలక్ష్మి శ్రీ దుర్గా మాత, శ్రీకృష్ణ పరమాత్మ, వటపత్ర సాయి, శ్రీమహావిష్ణువు దివ్యమూర్తులకు అభిషేక అర్చన నివేదనతో ఆరతి సమర్పించడమైనది. మధ్యాహ్నం శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న ఆరతి లో అశేష భక్తులు పాల్గొని బాబా రతిని ఆలపించారు . భక్తులందరూ కొద్ది సమయం సత్సంగంలో పాల్గొని శ్రీ సాయినాధుని ఆశీస్సులు తీర్థ ప్రసాదములు స్వీకరించడం అయినది. తదనంతరం శ్రీ గురు పీఠంలో నిరంతరంగా ప్రతి గురువారం జరిగే అన్న ప్రసాద వివరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు శ్రీ జిన్నారం పెద్దగొని సూర్య కుమార్ గౌడ్ ఉమారాణి, స్వరాజ్యలక్ష్మి, గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బేగరి నర్సయ్య దంపతుల తోబాటు కొండల్ కుమ్మరి శ్రీకాంత్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొనడం జరిగింది. భక్తులందరికీ శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ శ్రీ శివ కుమార్ గౌడ్ రమాదేవి దంపతులు అభినందనలు తెలుపుతూ ఆ దత్తాత్రేయ మహాస్వామి పరమ గురువుల మరియు శ్రీ షిరిడి సాయి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వర్షించాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

# మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ద్యేయం ఎమ్మెల్యే.

-జర్నలిస్టుల కాలనీలో అన్ని వసతులు కల్పిస్తాం.
-రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.

**మెదక్ జిల్లా -07మే (మహాప్రభ ).** మెదక్ పట్టణ సమగ్రాభివృద్ధి ద్యేయంగా ధ్యేయంగా ముందుకు పోతున్నామని జర్నలిస్టుల కాలనీకి అన్ని వసతులు కల్పిస్తామని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సుమారు37.01 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.మెదక్ పట్టణాభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.గా ముందుకు పోతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన పనులు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయన్నారు. మెదక్ ప్రాంత ప్రజల అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నిధులు మంజూరు చేస్తూ పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలు గ్రామాలు మున్సిపాలిటీలో అంచెలంచెలుగా అభివృద్ధి



కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. - రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పట్టణ ప్రాంత అవసరాలను గుర్తించి వారి కి మౌలిక వసతులు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు. మెదక్ పట్టణంలోని ఆయా వార్డుల్లో రూ.37.01 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రోహిత్ శంకుస్థాపన చేశారు. టి యు ఎఫ్ ఐ డి సి, యస్ బి యం పథకాల కింద, మెదక్ పట్టణంలో 37.01 కోట్ల రూపాయల వ్యయంతో మెదక్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు మరియు స్లాబ్‌ల నిర్మాణంకు పనులను శంఖుస్థాపన చేశారు. వార్డు నెం. 1-ఔరంగాబాద్ ప్రాంతం బిసి కమ్యూనిటీ హాల్ సమీపంలో సిసి డ్రెయిన్‌లు, స్లాబ్‌లు మరియు రోడ్ల నిర్మాణంకు 36 లక్షలు, వార్డు నెం. 2-అవుసులపల్లి మాధురి దేవయ్య ఇంటి సమీపంలో సీసీ రోడ్ల నిర్మాణం 32 లక్షలు, వార్డు నెం. 3లో సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం కోసం 30 లక్షలు, వార్డ్ నెం. 5-మిలిటరీ కాలనీ, జంబికుంట, ఇందిరాపురి కాలనీలు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో అభివృద్ధి పనులు 76 లక్షలు, వార్డు నెం 19- చర్చి ప్రాంతం 100 మంది సభ్యుల కోసం G+3 వసతి గృహ నిర్మాణంకు రూ.14.77 లక్షలు, వార్డు నెం. 6 అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుపై సీసీ రోడ్ల నిర్మాణంకు రూ.39.50 లక్షలు, వార్డు నెం. 7 ఖుత్‌బిష్లాం మసీదు రోడ్డుకు సమీపంలో, వాటర్ ప్లాంట్ దగ్గర సీసీ రోడ్ల నిర్మాణం రూ. 35 లక్షలు, వార్డు నెం. 28 కమ్యూనికాంత ఫోర్ట్ రోడ్డులో సిసి డ్రైనేజీలు మరియు రోడ్ల నిర్మాణం ?30 లక్షలు, వార్డు నెం. 14- నవాపేట ప్రాంతంలో అభివృద్ధి పనులు 30 లక్షలు, వార్డు నెం. 12 2 బి ఎచ్ కె ప్రెస్ కాలనీ ప్రధాన రహదారి ప్రవేశద్వారం వద్ద సిసి డ్రెయిన్లు, స్లాబులు మరియు రోడ్ల నిర్మాణం ?160 లక్షలు, వార్డు నెం. 13.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన మొత్తం రూ.37.01 కోట్ల రూపాయల విలువైన మొత్తం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాబోయే రోజుల్లో అరె నీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు వస్తువులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కూకట్‌పల్లిలో శ్రీ వెంకటేశ్వర

# డెన్ కేఫ్ ఘన ప్రారంభం

-- ముఖ్య అతిథిగా వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్పల్లి, మే 07 ( మహ ప్రభ)** కూకట్‌పల్లి దేవిస్తాన్ విల్లాస్ సమీపంలో నూతనంగా ప్రారంభమైన శ్రీ వెంకటేశ్వర డెన్ కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నిఖిల్ గారి ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు గారు ముఖ్య అతిథిగా హాజరై కేఫ్‌ను అధికారికంగా ప్రారంభించారు.



ఈ సందర్భంగా రాజేశ్వరరావు గారు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి వ్యాపార సంస్థలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో కొత్త ఆలోచనలు, నాణ్యమైన సేవలు అందించడం ద్వారా స్థానికంగా మంచి గుర్తింపు సాధించాలని సూచించారు. అనంతరం కేఫ్‌ను సందర్శించిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి, కస్టమర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మిత్రులు, అభిమానులు మరియు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు.

### రైతు వారోత్సవాల్లో ప్రధాని ఫోటో

# లేకపోవడంపై బీజేపీ నేతల ఆగ్రహం

**మానకొండూర్, మే 07( మహ ప్రభ)** గంగిపల్లి గ్రామంలో జరిగిన రైతు వారోత్సవ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి అధికారుల తీరుపై మండిపడ్డారు. పీఎం కుసుమ్ పథకం పూర్తిస్థాయి కేంద్ర నిధులతో అమలవుతున్నప్పటికీ సమావేశ బ్యానర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో లేకపోవడం అనుచితమని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వానికి తొత్తులుగా మారారని ఆరోపిస్తూ సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు.కేంద్ర పథకాన్ని అమలు చేస్తూ ప్రధాని ఫోటో లేకపోవడం తగదని బీజేపీ నేత మండిపడ్డారు.





# తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బండి రమేష్ నియామకం

-- అభినందనల వెల్లువ



**హైదరాబాద్: మే 07( మహ ప్రభ)** తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమ్మ సేవా సంఘాల నాయకులు, హైదరాబాద్ నగరంలోని పలువురు కమ్మ సంఘాల ప్రతినిధులు ఆయన నివాసం మరియు కార్యాలయాన్ని సందర్శించి బొకేలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు కూడా పెద్ద ఎత్తున రమేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సంస్థ అభివృద్ధితో పాటు ఇతర కార్పొరేషన్‌ల అభివృద్ధికి కూడా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల నిబద్ధత, నిజాయితీ, కష్టపడి పనిచేసే తత్వం, అందరినీ కలుపుకుపోయే నాయకత్వ లక్షణాలను గుర్తించిన పార్టీ అధిష్టానం రమేష్‌కు వరుసగా కీలక బాధ్యతలు అప్పగిస్తోందన్నారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న రమేష్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. అందరినీ కలుపుకుపోతూ కమ్మ కార్పొరేషన్‌కు వన్నెతెచ్చేలా, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడతానని పేర్కొన్నారు.



# కటికబండ తండాలో బిఆర్ఎస్ నాయకుల పర్యటన

**- ఘనస్వాగతం పలికిన గ్రామస్థులు**



**దేవరకొండ మే 7( మహా ప్రభ)**
గుండ్లపల్లి (డిండి) మండలం పరిధిలోగల కటిక బండ తండ బి ఆర్ ఎస్. గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్ర లక్ష్మి – బద్రు నాయక్ ఆహ్వానం మేరకు తండను సందర్శించి గ్రామ పంచాయతీ ప్రజలతో బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయకులతో కలిసి బోజన కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం వారిని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బి ఆర ఎస్. పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ రాఘవ చారి. మాజీ ఎంపీటీసీ సరియ నాయక్ సర్పంచ్ బి ఆర్ ఎస్. దాసరి నెమలి పూర్ రఫీయా బేగం– బషీర్. స్థానిక సర్పంచ్ కొర్ర లక్ష్మి బద్రూ నాయక్. గోపాల. అరుణ్ రమేష్ మల్లేష్ ఉప సర్పంచ్ విజయ్ నాయక్. పెద్ద తండ మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయక్. బాలాజీ నాయక్ గణేష్. తదితరులు పాల్గొన్నారు.......

# సెల్ఫ్ ఎన్యుమరేషన్ పూర్తి చేసుకోవాలి

**-తూప్రాన్ ఆర్డీఓ జయ చంద్రారెడ్డి**




**తూప్రాన్, మే 7. (మహాప్రభ)**
గురువారం ఆర్డీఓ కార్యాలయంలోని సిబ్బంది సెన్సుయు సెల్ఫ్ ఎన్విరాన్మెంట్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారని ఆర్డీఓ జయచంద్రారెడ్డి వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరిసారిగా 2011లో జనగణన నిర్వహించ బడిందని, దాదాపు 15 సంవత్సరాల తర్వాత మళ్లీ ఇప్పుడు జనగణన ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ జనగణనను రెండు దశల్లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. మే 11 నుండి ఇళ్లకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని, తర్వాత వచ్చే సంవత్సరం జనాభా లెక్కల వివరాలను నమోదు చేస్తారని వెల్లడించారు. ప్రజలు ఎవరికి వారు స్వయంగా ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఇది చాలా సులభమైన ప్రక్రియని అన్నారు. అందరూ ఈ నెల 10లోపు తప్పని సరిగా సెల్ఫ్ ఎన్విరాన్మెంట్ పూర్తి చేసుకోవాలని సూచించారు. మన వివరాలను మనమే నమోదు చేసుకుంటే ఎలాంటి పొరపాట్లు జరిగే అవకాశం ఉండదన్నారు. ఆన్‌లైన్ సెల్ఫ్ ఎన్విరాన్మెంట్ ఈ నెల 10 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, తర్వాత 11 నుండి అన్యుమేరేటర్స్ ప్రతి ఇంటికి వచ్చి వివరాలను నమోదు చేస్తారని ఆర్డీఓ జయ చంద్రారెడ్డి తెలిపారు.

# ప్రజా పాలనలో పేదల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత.

**- నేనావత్ బాలు నాయక్..**



**దేవరకొండ మే 7(మహాప్రభ)**
దేవరకొండమండలంలోని అంబటోనిగూడెం గ్రామానికి చెందిన దామరాశేట్టి రాధ – ఆల్వాల్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించి, ఇంటి యాజమానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాధా – ఆల్వాల్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించడం సంతోషంగా ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నాము. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందే వరకు మా కృషి కొనసాగుతుంది. ప్రజా పాలనలో పేదల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,గ్రామ సర్పంచ్ హరి కృష్ణ,జ్యోతి పాండు నాయుక్,ఎంపీడీఓ దానియల్, హోసింగ్ ఏ ఈ.ఎల్లయ్య,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ ఎంపీటీసీ సీత్య నాయక్,పంచాయతీ కార్యదర్శి సరిత,మాజీ సర్పంచ్ అంజయ్య, జంగయ్య, డైప్యూటీ సర్పంచ్ సోమ్లా,వెంకటయ్య, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

**-బిఆర్ఎస్. పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ మే 7 ( మహాప్రభ)**
ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారు అని బి ఆర్ ఎస్. పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు–కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని అన్నారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2కేజిల వడ్లు కట్ చేస్తున్నారు, మిల్లర్లు 3కేజీలు కట్ చేస్తున్నా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి



దిగిపోవాలి.. అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి డిల్లీ వెళ్ళి ఏం సాధించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నది అని అన్నారు కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతో ఇప్పటికే అన్నదాతలకు అపార నష్టం జరిగింది అని తెలిపారు. పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు కానీ ఒక్క గింజ కూడా ప్రభుత్వం కొనడం లేదు అని అన్నారు

–ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా సకాలంలో వడ్లు కొనుగోలు పూర్తి చేయాలి అని అన్నారు.
వడ్లకు బోనస్ ఇస్తామన్నారు బోనస్ బోగస్ అయింది అని అన్నారు
–దేవరకొండ ఎమ్మెల్యే సోషల్ మీడియాకే పరిమితం రైతుల సమస్యలు పట్టించుకొని దేవరకొండ ఎమ్మెల్యే వడ్ల కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు.
మిల్లర్ల వద్ద కమిషన్ లు తీసుకుంటున్న మంత్రులు, ఎమ్మెల్యేలు
అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు
పెండిపాకుల గ్రామ పంచాయతీ పరిధిలోని బాబులా తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించారు.

# ఉమ్మడి నల్గొండ జిల్లా సంబంధిత అంశాలపై సమీక్ష

**దేవరకొండ మే 7 ( మహాప్రభ)**





హైదరాబాదులోని హిమాయత్ నగర్ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న సిపిఐ – ఎమ్మెల్సీ "నెల్లికంటి సత్యం! రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ సత్యం లేవనెత్తిన పలు అంశాలపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులో తలెత్తిన సమస్యలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు

# త్రాగునీరు మరియు డ్రైనేజ్ సమస్యలు తీర్చండి



**అల్వాల్ మే 7 (మహప్రభ)**
మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి( ఎవీబొంద వాదీ )జనరల్ మేనేజర్ సునీల్ గారిని కలిసి, మల్లికార్జున నెబర్ వుడ్స్ సామల లక్ష్మీనగర్ పద్మావతి కాలనీలలో నీటి లైన్లు మరియు డ్రైనేజ్ సమస్యలపై వినతి పత్రం అందజేశాము యాప్రాల్ 189 డివిజన్, కౌకూర్ పరిధిలో ఉన్న కాలనీల్లో డ్రైనేజ్ పనులను తక్షణమే ప్రారంభించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రారంభించాలని ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు బండారి లక్ష్మణ్ యాదవ్ తిరుపతి రావు సురేష్ అలాగే కాలనీవాసులు ఇయత్ భాయ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

**-నల్గొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ మే 7(మహాప్రభ)**
నియోజకవర్గంలోని చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారుఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.అనంతరం గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య, పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెల్లుగూరి వల్లపు రెడ్డ, యాసాని రాజవర్ధన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు,కేతావత్ శంకర్ నాయక్, అరేకంటి రాములు, కేతవత్ రవీందర్, కౌన్సిలర్ కేతావత్ రుప్లా, పల్స వెంకటయ్య,సర్పంచులు రయినబోయిన శ్రీను, రాజేందర్ రెడ్డి,కిషన్, హరిలాల్,నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఎలాంటి మంచినీటి సమస్యలు లేవు.

**-గిట్టనివారు ఆరోపణలు చేయడం మానుకోవాలి**
**-కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజ్**



**తూప్రాన్, మే 6. (మహాప్రభ)**
గ్రామంలో ఎలాంటి మంచినీటి ఇబ్బందులు లేవని గ్రామంలో ఆరు మినీ వాటర్ ట్యాంకులు నిర్మాణం చేయడం జరిగిందని ఈ మినీ వాటర్ ట్యాంకులలో నిరంతరం సమృద్ధి నీళ్లు ఉంటాయని తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజ్ పేర్కొంది. అంతేకాకుండా మిషన్ భగీరథ మంచినీటి సమస్య ఎక్కడ నెలకొనలేదని ముఖ్యంగా నేను గ్రామ సర్పంచిగా పోటీ చేసినప్పుడు ప్రధానంగా మంచినీటి సౌకర్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడ ఎలాంటి మంచినీటి ఇబ్బందులు లేవన్నారు. అంతేకాకుండా మా యొక్క సొంత నిధులతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి బుధవారం గ్రామ పాలకవర్గం సభ్యులు మరియు గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేయడం జరిగిందని తెలుపుతూ గ్రామంలో వ్యతిరేకంగా ఉన్న కొందరు మాపై మంచి నీటి ఇబ్బందులు నెలకొన్నాయని మా పైన ఆరోపణలు చేయడం సరైనది కాదని ఒకసారి గ్రామ పంచాయతీ వద్దకు వచ్చి నిజంగా మంచినీటి సమస్య ఉంటే సర్పంచ్ అయిన నన్ను పాలకవర్గాని నిలదీయాలని వారు హెచ్చరించారు. ఇంకా మంచినీటి వనరుల ఏర్పాటుకు ఒక ప్రత్యేక డోనర్ ను గతంలోనే సందర్శించామని వారి ప్రోద్బలంతో మినరల్ ఫిల్టర్ వాటర్ ను ఏర్పాటు చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో గ్రామ సెక్రెటరీ, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలి.

**-ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి**



**తూప్రాన్, మే 7. (మహాప్రభ)**
వర్ష సూచనలు ఉన్న నేపథ్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తూప్రాన్ ఎమ్మార్వో వెల్లడించారు. ఇందులో భాగంగా అక్కడక్కడ చెదురుమదురు వర్షం పడే అవకాశం ఉన్నందున వడ్లను తడవకుండా తార్పాలిన్ షీట్లు లేదా కవర్లు ఉపయోగించాలని అన్నారు. మరియు వడ్లను నేలపై నేరుగా ఉంచకుండా ఎత్తైన ప్రదేశాల్లో నిల్వచేయాలని సూచించారు. వర్షం కారణంగా వడ్ల నాణ్యత దెబ్బతినకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందితో సమన్వయం చేసుకుని వడ్లను సంరక్షించుకోవాలని తూప్రాన్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# వ్యవసాయంలో టెక్నాలజీ ఉపయోగించుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ జిల్లా –07మే (మహాప్రభ ).**
వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రైతులకు సూచించారు. గురువారం కొల్చారం మండలం పోతన శెట్టిపల్లిలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వరము సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమని , రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని పిలునిచ్చారు. నూతన వంగడాలు, పనిముట్లు,యంత్రాలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, స్థానిక తహసిల్దార్,అధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పుతో పిఎసిఎస్ చైర్మన్ మరియు ఏడుగురు డైరెక్టర్ లు నియామకం



**రామాయంపేట 7 మహాప్రభ**
రామాయంపేట సహకారం సంఘం చైర్మన్ మరియు ఏడు డైరెక్టర్లు మరోమారు పదవి బాధ్యతలు తీసుకున్నాను . గౌరవ హైకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం 14 –2. –2025 పాలకవర్గాన్ని తిరిగి నియమించారు మంగళవారం నాడు పిఎసిఎస్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో చైర్మన్ తో పాటు పాలకమండలి ఏడుగురు డైరెక్టర్లు . పోచమ్మ లా ఐలయ్య మరియు ఇతర పాలకమండలి డైరెక్టర్లు పదవి బాధ్యతలు చేపట్టారు పాలక మండలి డైరెక్టర్లుగా పోచమ్మ ల ఐలయ్య . బీ సులోచన . సుధాకర్ రెడ్డి. లక్ష్మారెడ్డి రామవరం లక్ష్మి లద్ద నిర్మల .హెచ్ భాగ్యలక్ష్మి వీరు పదవి బాధ్యతలు తీసుకున్నా రూ ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఈఓ గా పుట్టి నరసింహులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

-9 మందికి రూ.4.11 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**మే 07 తిరుపతి జిల్లా (సత్యవేడు) మహాప్రభా ప్రతినిధి**
బాధితులను అన్నీ విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం పిచ్చాటూరు టీడీపీ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన తొమ్మిది మంది బాధితులకు రూ.4.11 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఇందులో పిచ్చాటూరు కు చెందిన జి.శరవణ కు రూ.77,797/- లు, జి.సత్యమూర్తికి రూ.43,795/- లు, పార్థీబన్ కు రూ.35,000/- ల చెక్కులు అందించారు. అలాగే నారాయణవనం మండలానికి చెందిన టి. వీర రాఘవులు కు రూ.42,205/- లు, కే.శివకుమార్ కు రూ.18,000/- లు, కేవిబి పురం మండలానికి చెందిన కే.వెంకటేశ్వర్లు కు రూ.54,132/- లు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఇక నాగలాపురం మండలానికి చెందిన ఎం.మునికృష్ణయ్య కు రూ.25,178/- లు, సత్యవేడు మండలం చెరివి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కు రూ.57,376/- లు, శ్రీ కాళహస్తి ఎం.ఎం వాడకు చెందిన పీ.పద్మావతి కి రూ.57,239/- లు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, రవి రెడ్డి, డిల్లీ బాబు, మురళి, ఎస్.ఎమ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా అటవీ అధికారి



**కామారెడ్డి మే 7 (మహాప్రభ)**
ఆసిఫాబాద్ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి బదిలీపై కామారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారిగా నియమితులైన నీరజ్ కుమార్, టిబ్రీవల్, ఐఎఫ్ఎస్ గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాలో అటవీ సంరక్షణ, వనమహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

## నసురుల్లాబాద్‌లో పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం






**కామారెడ్డి మే 7(మహాప్రభ)**
సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నసురుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు ఎస్ఐ రాఘవేంద్ర, పర్యవేక్షణలో పోలీస్ కళాబృందం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ మోసాల నివారణ, హెల్మెట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై ప్రజలకు వివరించారు. ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఇతరులకు చెప్పవద్దని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు. మహిళల భద్రత కోసం జిల్లాలో షీ టీమ్స్ సమర్థంగా పనిచేస్తున్నాయని, వేధింపులు లేదా నేరాలపై వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి బృందం పాటలు, సందేశాత్మక ప్రదర్శనలతో ప్రజలను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఏఎస్ఐ గంగారాం, బాన్సువాడ షీటీం సభ్యులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పోలీసుల అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

## నందగోకుల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం


**రామాయంపేట 7 మహాప్రభ**
ఈనెల 8వ తేదీ శుక్రవారం నాడు ఇండియా క్లాస్ సొసైటీ వ్యవస్థాపకులు సందర్భంగా వరల్డ్ రెడ్ క్రాస్ డే ఉత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని ఇండియన్ రెడ్ డ్రెస్ సొసైటీ జిల్లా చైర్మన్. ఇలేటి రాజశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్ జిల్లా కోశాధికారి డి . జి శ్రీనివాస్ శర్మ. తెలిపారు 8-5-2026 నా ఉదయం 9:30 గంటలకు మల్లారెడ్డి హాస్పిటల్ ,(సూరారం) మేడ్చల్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం అలాగే ఉచిత మందుల పంపిణీ. నూతన గ్రామపంచాయతీ భవనంలో నందగోకుల గ్రామంలో చేపట్టడం జరుగుతుంది

## వేసవిలో పశువుల సంరక్షణపై అవగాహన కార్యక్రమ పోస్టర్ల ఆవిష్కరణ




**కామారెడ్డి మే 7 (మహాప్రభ)**
తెలంగాణ ప్రభుత్వం వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేసవిలో పశువుల సంరక్షణ, యాజమాన్యంపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. వేసవి కాలంలో పశువులకు తగిన ఆహారం, తాగునీరు, నీడ, ఆరోగ్య సంరక్షణ చర్యలపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా 2026 మే 8న జిల్లాలో పశువుల ఆరోగ్య శిబిరాలు, మేలుజాతి పశువుల అభివృద్ధి, కృత్రిమ గర్భాధానం, పశు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## మోడీ సభ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



**తాడ్వాయి, మే 7(మహాప్రభ)**
ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోడీ, జనాగ్రహ సభ విజయవంతం కావాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ తాడ్వాయి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు యెల్మ సంతోష్‌రెడ్డి, అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధాని మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీ శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు హోటల్ శ్రీను, మండల ఉపాధ్యక్షులు సురకంటి రాజిరెడ్డి, ధర్మపురి, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ముదాం దత్తాద్రి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు సురేష్, సీనియర్ నాయకులు స్వామిరెడ్డి, వెంకట్‌రెడ్డి, పీసు రవీందర్, బూత్ అధ్యక్షులు రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనాభా గణన పనుల్లో సమన్వయంతో ముందుకెళ్లాలి

**కామారెడ్డి, మే 7 (మహాప్రభ)**
జనాభా గణన--2027 తొలి దశ హౌజ్‌లిస్టింగ్ ఆపరేషన్స్, కార్యక్రమాన్ని నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న జనాభా గణన--2027 దశ--1 హౌజ్‌లిస్టింగ్ ఆపరేషన్స్ పురోగతిపై సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోలీకేరి అధ్యక్షతన గురువారం సాయంత్రం వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్, కుమురం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్లుగా ఉన్న జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు,




మండలాలు, మున్సిపల్ కౌన్సిల్‌లు, సర్కిళ్లకు చెందిన ఛార్జ్ అధికారులు పాల్గొన్నారు. హౌజ్‌లిస్టింగ్ కార్యకలాపాల పురోగతి, క్షేత్రస్థాయిలో డేటా సేకరణ, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, డేటా సేకరణను ఖచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మొబైల్ వ్యాన్ ద్వారా అన్ని మండలాల్లో ప్రచారం చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


## ఈ నెల 10వ తేదీ ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు సంబంధించిన కర పత్రాలు విడుదల.



**మెదక్ జిల్లా -07మే (మహాప్రభ ).**
భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో ఈనెల 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ సికింద్రాబాద్ గ్రౌండ్ లో ఉన్న కారణంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 10 వ తేదీన నరేంద్ర మోడీ సభని మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాలు ,అన్ని కులాలు అన్ని మతాలవారు కచ్చితంగా ఈ సభకు హాజరుకావాలని తెలంగాణను అభివృద్ధి పథంలో నడపడానికి దాదాపు 8 వేల కోట్ల నిధులతోటి అభివృద్ధి చేయడానికి తెలంగాణకు విచ్చేస్తున్నారు కాబట్టి నరేంద్ర మోడీ సభకి వచ్చి మద్దతు తెలిపాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఈర్ల రంజిత్ రెడ్డి, సంఘసాని సురేష్,సి ఎచ్ శ్రీనివాస్, మరియు మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామాయం పేట కౌన్సిలర్ శంకర్ గౌడ్ మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, మెదక్ జిల్లా సీనియర్ నాయకులు వెలుముల సిద్ధిరాములు, లోకేష్ వడ్ల జనార్ధన్ అల్లం మధు, మండల అధ్యక్షులు శ్రీనివాస్, బిజెపి సర్పంచ్ బెండవీన, మెదక్ రూరల్ సీనియర్ నాయకులు ప్రభాకర్, ఇప్ప భరత్, పబ్బ లక్ష్మణ్, మెదక్ జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ బిక్షపతి, నాగేష్ మాస్టర్, సుంకోజి రాజు, సత్యం విష్ణువర్ధన్ రెడ్డి ప్రభాకర్ వెంకట్ తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు వెళ్లి విషాదంగా ముగిసిన ప్రయాణం

-ఈత రాక ముగ్గురు యువకుల ప్రాణాలు బలి..
నాచారం చెక్‌డాంలో ఘటన



**నర్సాపూర్, మే 07(మహాప్రభ):**
మెదక్ జిల్లా తూప్రాన్ సమీపంలోని నాచారం చెక్‌డాంలో విషాద ఘటన చోటుచేసుకుంది. నర్సాపూర్ పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు నీటిలో మునిగి మృతి చెందారు. ఈ సంఘటన నర్సాపూర్ పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది. నర్సాపూర్‌కు చెందిన ప్రశాంత్ యాదవ్, వికాస్, ఆనంద్ రెడ్డి తూప్రాన్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం సమీపంలోని నాచారం చెక్‌డాంలో స్నానం చేయడానికి వెళ్లారు. అయితే వారికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి ఊపిరాడక ముగ్గురు మృతి చెందినట్లు సమాచారం. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో ఘటన స్థలానికి చేరుకొని వెతకగా విషాద విషయం వెలుగులోకి వచ్చింది. మృతుల్లో వికాస్‌కు వివాహం కాగా, ప్రశాంత్ యాదవ్ మరియు ఆనంద్ రెడ్డికి ఇంకా వివాహం కాలేదు. సమాచారం అందుకున్న తూప్రాన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనతో నర్సాపూర్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## శివంపేట్‌లో కొనుగోలు కేంద్రాల వద్ద బారులు తీరిన వరి ధాన్యం వాహనాలు

**శివంపేట, మే 7 (మహాప్రభ):**
మెదక్ జిల్లా శివంపేట్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల వాహనాలు భారీగా బారులు తీరాయి. కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటంతో రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఎండలు తీవ్రంగా ఉండటంతో ధాన్యం బరువు తగ్గిపోతుందేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు స్పందించాలని కోరుతున్నారు. కొన్ని కేంద్రాల్లో సిబ్బంది కొరత, రవాణా సమస్యల కారణంగా ఆలస్యం జరుగుతోందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# బిజినెస్

## ఈవీలకు పెరుగుతున్న డిమాండ్..

**-ఏప్రిల్‌లో 23 వేల పీవీ విక్రయాలు : ఫాడా**




న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహనాలకు క్రమంగా డిమాండ్ పెరుగుతున్నది. ఒకవైపు ఇంధన ధరలు భారీగా పుంజుకోనుండగా, మరోవైపు కొనుగోలుదారులు ప్రత్యామ్నాయంగా ఈవీలపై ఫోకస్ పెడుతున్నారు. దీంతో గడిచిన కొన్ని నెలలుగా రికార్డు స్థాయిలో అమ్ముడవుతున్న ఈవీ ప్యాసింజర్ వాహనాలు గత నెలలోనూ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఏప్రిల్ నెలలో 23,506 యూనిట్ల ఎలక్ట్రిక్ పీవీ వాహనాలు అమ్ముడయ్యాయని ఆటోమొబైల్ డీలర్ల సంఘాల సమాఖ్య(ఫాడా) తాజాగా వెల్లడించింది. కిందటేడాది ఇదే నెలలో అమ్ముడైన 13,421 యూనిట్లతో పోలిస్తే 75.14 శాతం అధికమని పేర్కొంది. గడిచిన నెలలో టాటా మోటర్స్ ప్యాసింజర్ సంస్థ 8,543 యూనిట్ల వాహనాలను విక్రయించింది. కిందటేడాది ఇదే నెలలో అమ్ముడైన 4,822 యూనిట్ల కంటే ఇది 77.17 శాతం అధికమని పేర్కొంది. అలాగే మహీంద్రా అండ్ మహీంద్రా కూడా 5,413 యూనిట్ల ఈవీలను సేల్ చేసింది. జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటర్ 5 వేల యూనిట్ల కార్లను దేశీయంగా విక్రయించింది.

**లక్ష దాటిన ద్విచక్ర వాహనాలు**

కార్లతోపాటు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు కూడా ఎనలేని డిమాండ్ నెలకొన్నది. గత నెలలో ఏకంగా 1,48,740 యూనిట్ల ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయని ఫాడా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన 92,538 యూనిట్లతో పోలిస్తే 60 శాతం అధికమని పేర్కొంది. వీటిలో టీవీఎస్ మోటర్ కంపెనీ 37,683 యూనిట్ల వాహనాలను విక్రయించగా, బజాజ్ ఆటో 32,898 యూనిట్లు, ఏథర్ ఎనర్జీ 27,034 యూనిట్లు వాహనాలను విక్రయించా యి. అలాగే 64,549 యూనిట్ల ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాలు అమ్ముడవగా, ఎలక్ట్రిక్ కమర్షియ ల్ వాహనాలు రెండింతలు పెరిగి 2,245 యూనిట్లకు చేరుకున్నాయి.

## మళ్లీ దూకుడు పెంచిన బంగారం..!

**అమెరికా-ఇరాన్ ఒప్పంద ప్రభావంతో పసిడి పరుగులు..తులం ఎంతంటే**



అంతర్జాతీయ రాజకీయ పరిణామాల ప్రభావంతో బంగారం ధరలు మరోసారి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. అమెరికా మరియు ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు తొలగి, శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందన్న వార్తలతో బుధవారం మార్కెట్లో బంగారం ధరలు ఒక్కసారిగా పుంజుకున్నాయి. భారతదేశంలో గురువారం 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ1,52,140లకు పడిపోయింది. అదే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.1,39,460లకు చేరింది. వెండి సైతం బంగారం బాటలోనే పయనిస్తోంది. వెండి ధర గ్రాముకు రూ. 265.10లు ఉండగా, భారత మార్కెట్‌లో కిలో వెండి ధర రూ. 2,65,100ల వద్ద కొనసాగుతోంది. దేశంలోని ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి.

హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,52,140, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,39,460 ఉంది. వెండి కిలో ధర రూ.2,75,100 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,52,140, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,39,460 ఉంది. వెండి కిలో ధర రూ.2,75,100 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,52,290, 22 క్యారెట్ల ధర రూ.1,39,610 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,65,100 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,52,140, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,39,460 ఉంది. వెండి కిలో ధర రూ.2,65,100 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,53,830, 22 క్యారెట్ల ధర రూ.1,41,010 ఉంది. వెండి కిలో ధర రూ.2,75,100 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,49,170, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,36,740 ఉంది. వెండి కిలో ధర రూ.2,65,100 లుగా ఉంది.

కోల్‌కత్తాలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,52,140, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,39,460 ఉంది. వెండి కిలో ధర రూ.2,65,100 లుగా ఉంది.

మార్కెట్ నిపుణులు అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గడం, అమెరికా డాలర్ విలువ పడిపోవడం బంగారానికి కలిసొచ్చింది. ముఖ్యంగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు ఒక ప్రాథమిక ఒప్పందం సిద్ధమవుతుందన్న వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచాయి. ఇరాన్ కీలకమైన హార్ముజ్ జలసంధిని తిరిగి తెరుస్తుందని ప్రకటించడం గమనార్హం.

## హోండా కార్లపై 2 లక్షల డిస్కౌంట్





న్యూఢిల్లీ,

ప్రముఖ కార్ల సంస్థ హోండా తన మాడళ్లపై ప్రత్యేకంగా డిస్కౌంట్‌లో అందిస్తున్నది. ప్రస్తుత నెలలో మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కింద రూ.2.12 లక్షల వరకు రాయితీ ప్రకటించింది. ఈ ఆఫర్ అమేజ్, సిటీ మాడళ్లకు వర్తించనున్నదని పేర్కొంది. ఈ నెల 31 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్న ఈ ఆఫర్ కింద నగదు డిస్కౌంట్, ఎక్సేంజ్ బోనస్, కార్పొరేట్ ప్రయోజనాలు కల్పిస్తున్నది.హోండా ఎలివేట్‌పై అత్యధికంగా రూ.2.12 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చునని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ కారు రూ.11.60 లక్షల ప్రారంభ ధరతో లభించనున్నది. అలాగే హోండా సిటీపై రూ.1.56 లక్షల రాయితీ ఇస్తున్న సంస్థ..అమేజ్‌పై రూ.67 వేల ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది.

# స్పోర్ట్స్

## చరిత్ర సృష్టించిన స్వింగ్ కింగ్..

**అత్యధిక మ్యాచ్‌లతో ఆల్‌టైమ్ రికార్డు..!**




భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన తొలి పేసర్‌గా అతడు రికార్డు నెలకొల్పాడు. పంతొమ్మిదో సీజన్‌లో స్వింగ్‌తో బ్యాటర్లను బెంబేలెత్తిస్తున్న భువికి.. గురువారం లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ రెండొందలది. ఈ ఘనత సాధించిన తొలి పేసర్‌గా ఈ వెటరన్ బౌలర్ రికార్డు పుస్తకాల్లోకి ఎక్కాడు.వయసు పైబడుతున్నా కొద్దీ రాటుదేలుతున్న భువనేశ్వర్ ఐపీఎల్‌లో రెండొందల మ్యాచ్ ఆడుతున్నాడు. తద్వారా మరే పేసర్‌కు సాధ్యమవ్వని రికార్డు పట్టేశాడీ లెజెండ్. భారత జట్టులో చోటు కోల్పోయినా దిగులు చెందకుండా.. ఫ్రాంచైజీ క్రికెట్‌లో సత్తా చాటుతూ ఆర్సీబీ విజయాల్లో కీలకం అవుతున్నాడు భువి. స్వింగ్ కింగ్‌గా ప్రశంసలు అందుకుంటున్న అతడు 19వ సీజన్‌లో 17 వికెట్లు తీశాడు. ఇదివరకూ సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్‌కు ఆడిన భువనేశ్వర్ ప్రస్తుతం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.రెండుసార్లు పర్పుల్ క్యాప్.. రెండు ఐపీఎల్ ట్రోఫీలో గెలుపొందిన భువి.. అత్యధిక మ్యాచ్‌ల రికార్డు సాధించడం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్‌లో భువనేశ్వర్ తర్వాత అత్యధిక మ్యాచ్‌లు ఆడిన పేసర్లు, పేస్ ఆల్‌రౌండర్ల జాబితాలో కీరన్ పొలార్డ్, డ్వేన్ బ్రావో, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా.. తదితరులు ఉన్నారు.

1. కీరన్ పొలార్డ్ -- 189 మ్యాచ్‌లు
2. డ్వేన్ బ్రావో -- 161 మ్యాచ్‌లు
3. హార్దిక్ పాండ్యా -- 160 మ్యాచ్‌లు
4. జస్ప్రీత్ బుమ్రా -- 155 మ్యాచ్‌లు.

## హద్దులు దాటుతున్న క్రికెటర్లకు చెక్..

**-ఇకపై ప్రేయసితో అలా కుదరదు..!**



పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌లో కొందరు భారత క్రికెటర్ల వ్యవహారం దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. స్టేడియంలోనే కాకుండా.. టీమ్ బస చేసే హోటల్‌లోనూ హార్దిక్ పాండ్యా , ఇషాన్ కిషన్, యశస్వీ జైస్వాల్ , అర్ష్‌దీప్ సింగ్ వంటివారు తమ ప్రియురాళ్లతో చెట్టాపట్టాలేసుకుని తిరుగడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తరచూ వీరు గర్ల్‌ఫ్రెండ్‌తో ఉండడం నెట్టింట సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది.కుర్రాళ్లన్నాక ప్రేమలో పడడం మామూలే. కానీ, కొందరు భారత ఆటగాళ్లు మాత్రం హద్దులు దాటుతున్నారు. మా లవర్ మా ఇష్టం అనుకుంటున్నారేమో.. గోప్యత పాటించడం మాత్రం మరిచిపోతున్నారు. స్టేడియంలోకి సరే.. కానీ, ఏకంగా టీమ్ హోట్‌లోనూ తమ ప్రియురాళ్లతో కనిపిస్తుండడంతో 'ఇదేం ఐపీఎల్‌రా నాయనా.. ఆట చూడాలా.. వీళ్ల అతి చేష్టలు చూడాలా' అని మండిపడుతున్నారు.మరీ ముఖ్యంగా పాండ్యా తన గర్ల్‌ఫ్రెండ్ మహీకా శర్మతో నానా రచ్చ చేస్తున్నాడు. మ్యాచ్ గెలిస్తే చాలు.. మైదానంలో అల్లేసుకుంటే ఛీ.. ఛీ.. ఇదేం తీరు అని చీవాట్లు తింటున్నాడు. అర్ష్‌దీప్, ఇషాన్,, యశస్వీ సైతం ఇష్టానుసారంగా తమ ప్రేయసితో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు. ఐపీఎల్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న ఇలాంటి వారిపై బీసీసీఐ కఠిన చర్యలకు సిద్ధమైంది.సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. 'పంతొమ్మిదో సీజన్‌లో ఆటగాళ్లు, ఫ్రాంచైజీలు కొన్ని అవకతవకలకు పాల్పడడం మా దృష్టికి వచ్చింది. కొందరు అనధికారింగా ఆటగాళ్లతో పాటు ఎక్కడికంటే అక్కడికి వస్తున్నారు. టీమ్ హోటల్.. క్రికెటర్ల అధికారిక గదుల్లోకి కూడా వెళ్తున్నారు. ఇలాంటివి బీసీసీఐ అవినీతి నిబంధనలకు వ్యతిరేకం. కొన్ని జట్ల యాజమానులు అయితే ఆటగాళ్లతో అనుమతిలేని చోట కూడా మాట్లాడుతున్నారు. తద్వారా కొన్ని నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ఈ విషయాన్ని మేము సీరియస్‌గా తీసుకున్నాం. ఇకపై ఆటగాళ్లు తమ ప్రేయసితో టీమ్ హోటల్‌లో కనిపించినా.. యాజమానులు ఎవరైనా ప్లేయర్లతో అనుమతించని చోట కనిపించినా బీసీసీఐ, ఐపీఎల్ ఆగ్రహానికి గురవుతారు. చర్యలు తప్పవు. ఇక నుంచి భద్రతా పరమైన చర్యల్లో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించం. చెకింగ్ పక్కాగా ఉండేలా చర్యలు చేపడుతాం' అని సైకియా వెల్లడించాడు.

## తండ్రైన భారత కెప్టెన్..

**మా ఇంట్లోకి చిన్నారి ఏంజెల్ వచ్చిందంటూ పోస్ట్..!**



భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మొదటిసారి తండ్రయ్యాడు. అతడి భార్య దేవిశ శెట్టి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఇటీవల బేబీబంప్‌తో కనిపించిన .. గురువారం బిడ్డను కన్నది. ఈ విషయాన్ని మా ఇంట్లోకి చిన్నారి ఏంజెల్ వచ్చింది అనే పోస్ట్‌తో సూర్య అభిమానులకు తెలియజేశాడు.టీమిండియా స్టార్, టీ20ల్లో సంచలన బ్యాటరైన సూర్యకుమార్ యాదవ్ తండ్రిగా ప్రమోట్ అయ్యాడు. 2016లో దేవికను పెళ్లాడిన సూర్య.. తొలిసారి ఫాదర్ క్లబ్‌లో చేరాడు. తమ ఇంట్లోకి ఓ దేవత వచ్చిందని అతడు సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు.'ముసిముసి నవ్వులు, కలలు నిజమైన వేల.. మేము చిన్నారి పాపకు తల్లిదండ్రులమయ్యాం' అని తమ బిడ్డ చేతిని పట్టుకున్న ఫొటోతో సూర్య పోస్ట్ పెట్టాడు. అతడి పోస్ట్ చూసినవాళ్లంతా మిస్టర్ 360 జీవితంలో కొత్త ఇన్నింగ్స్ మొదలైందని అభినందనలు చెబుతున్నారు. అయితే.. పెళ్లైన పదేళ్లకు సూర్య, దేవిశ జంట ముగ్గురవ్వడంతో వారి కుటుంబసభ్యుల సంతోషానికి, ముంబై ఇండియన్స్ అభిమానుల సంతోషానికి అవధులు లేవు.

# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

## 4న విడుదలకు రంగం సిద్ధం




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70-80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.




# అగధ టీజర్ విడుదల




కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# ఆ సినిమాకు నేను కరెక్ట్ కాదు అనిపించింది..

అందాల భామ సాయి పల్లవి ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. తెలుగు, తమిళ్ తోపాటు హిందీలోనూ సినిమాలు చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఎలాంటి స్కిన్ షో చేయకుండా స్టార్ డమ్ సొంతం చేసుకోవడంతో పాటు విపరీతమైన ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది సాయి పల్లవి. ఎలాంటి పాత్ర అయినా ఇట్టే ఒదిగిపోతుంది ఈ ముద్దుగుమ్మ. తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయింది సాయి పల్లవి. ముఖ్యంగా తెలంగాణ అమ్మాయి పాత్రలో అద్భుతంగా నటించి అలరించింది. కాగా తెలుగులో చివరిగా తండేల్ సినిమాలో నటించింది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత బాలీవుడ్ లో రామాయణం సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాలో రణబీర్ కపూర్ రాముడిగా నటిస్తుండగా సాయి పల్లవి సీతపాత్రలో ఆకట్టుకోనుంది. రామాయణం సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకురానుంది.రామాయణం సినిమా కంటే హిందీలో ముందు ఏక్ దిన్ అనే సినిమాలో నటించింది. అమీర్ ఖాన్ కొడుకు జునైద్ హీరోగా నటించిన ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించింది. ఇటీవలే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మంచి అంచనాల మధ్య విడుదలైన ఏక్ దిన్ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. విడుదలైన దగ్గర నుంచి ఈ సినిమాకు మిక్స్ టాక్ వచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సాయి పల్లవి ఏక్ దిన్ సినిమా గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. ఏక్ దిన్ చేయడానికి మెయిన్ కారణం కథ. మూవీ టీమ్ నన్ను సంప్రదించినప్పుడు నాకు ఎమోషనల్ స్టోరీ చేయాలనుకున్నా.. అందుకే మనసుకు హాయిగా అనిపించే పాత్రలు చేయాలనుకున్నా. షూటింగ్ లో కూడా నాకు ఎలాంటి మెంటల్ ప్రజర్ లేకుండా ఉండే కథ చేయాలని అనుకున్నా.. ఈ సినిమా కథ విన్నప్పుడు హాలీవుడ్ మూవీ బిఫోర్ సన్‌రైజ్గుర్తుకొచ్చింది. అందుకే వెంటనే సినిమాకు ఓకే చేశా.. అని తెలిపింది. తీరా ప్రీమియర్ షో చూసిన తర్వాత ఈ పాత్రకు నేను సరిపోలేదని నాకు అనిపించింది. ఇదే మాట ఆమిర్ ఖాన్‌తో కూడా చెప్పా. 'ఈ పాత్రకు నన్ను కాకుండా మరొకరిని సెలక్ట్ చేసి ఉంటే బాగుండేదేమో. చలాకీగా, యాక్టివ్ గా ఉండే కొత్త అమ్మాయిని సెలక్ట్ చేసి ఉండాల్సింది అని సాయి పల్లవి చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ



తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷-లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

# శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ



టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com